RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 237 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం 31 । డిసెంబర్ । 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చారి



**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు సిఎం కెసిఆర్‌కు సముద్రాల వేణుగోపాల చారి కృతజ్ఞతలుతెలిపారు. శుక్రవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా.. సీఎం కేసీఆర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



### యాదాద్రీశుడిని దర్శించుకున్న
## రాష్ట్రపతి ముర్ము

ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు స్వీకరణ

ఘనంగా స్వాగతించిన మంత్రులు, అధికారులు

**యాదాద్రి,డిసెంబర్30(ప్రజామంటలు):** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. యాదాద్రీశుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాదగిరిగుట్ట పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం యాదాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి,

మిగతా... 2లో



### ప్రధాని మోడీకి
## మాతృవియోగం

శుక్రవారం ఉదయం కన్నుమూసిన హీరాబెన్

హుటాహుటిన అహ్మదాబాద్ చేరుకున్న మోడీ

తల్లి అంత్యక్రియల్లో పాడె మోసిన ప్రధాని

నిరాడంబరంగా ముగిసిన అంత్యక్రియలు

పలువురు ప్రముఖులు, బిజెపి నేతల సంతాపం

**అహ్మదాబాద్,డిసెంబర్ 30(ప్రజామంటలు):** ప్రధాని మోడీకి మాతృవియోగం కలిగింది. వందేళ్ల పూర్తి జీవితాన్ని పూర్తి చేసుకున్న హీరాబెన్ కన్నుమూసింది. అస్వస్థతకు గురైన హీరాబెన్ ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు యూఎన్ మెహతా ఆస్పత్రి వర్గాలు గురువారం రాత్రే ప్రకటించాయి. అయితే ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం ఉదయం కన్నుమూశారు. తల్లి మరణవార్త తెలుసుకుని వెంటనే ప్రధాని మోడీ అహ్మదాబాద్ చేరుకుని తల్లి హీరాబెన్‌కు నివాళి అర్పించారు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ అంత్యక్రియలు గాంధీనగర్ సెక్టార్ 30లోని శ్మశాన

మిగతా... 2లో

## సిఎం కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్,డిసెంబర్ 30(ప్రజామంటలు):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి హీరాబెన్ మృతిపట్ల సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. ప్రధానికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ప్రధాని మోదీ మాతృమూర్తి హీరాబెన్ మోదీ శుక్రవారం తెల్లవారుజామున 3.39 గంటలకు కన్నుమూశారు. ఇటీవలే వందో పుట్టినరోజు పూర్తిచేసుకున్న ఆమె.. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో అహ్మదాబాద్‌లోని యూఎన్ మెహతా దవాఖానలో చికిత్స పొందుతున్నారు.

మిగతా... 2లో

### కర్మయోగిలా విలువలకు కట్టుబడిన జీవితం ఆమెది

తల్లి మరణంపై మోడీ భావోద్వేగ ట్వీట్

**అహ్మదాబాద్,డిసెంబర్ 30(ప్రజామంటలు):** తల్లి హీరాబెన్ మరణంపై నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు.

మిగతా... 2లో



# జాగ్రత్తే..రక్షణ..!

- ప్రమాదం లేకున్నా అప్రమత్తత అవసరమే
- ప్రజలు మళ్లీ ముందస్తు చర్యలకు దిగాల్సిందే
- న్యూ ఇయర్, పండగల వేళ జాగ్రత్తలు పాటించాలి?



**న్యూఢిల్లీ,డిసెబర్30(ప్రజామంటలు):** దేశంలో ఇప్పటికైతే ప్రమాదం లేదు. అలాగని భరోసాగా ఉంటామంటే కుదరదు. గాతనుభవాలతో ప్రజలు ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాల్సిందే. వచ్చే 40 రోజులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, జనవరిలో కరోనా కేసులు పెరిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. ఇకపోతే కరోనా మృతులకు పరిహారంలో ప్రభుత్వానికి బాధ్యత ఉండదని ఇప్పటికే తేల్చేసింది. ఈ క్రమంలో ప్రజలే కరోనాకు బాధ్యులు కనుక జాగ్రత్తగా ఉండాల్సిందే. కొవిడ్–19 కేసులు ఉధృతమవుతున్న ఆరు దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై భారత్ ఆంక్షలు విధించింది. చైనా, హాంకాంగ్, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, థాయ్‌లాండ్ దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికు లకు కొవిడ్–19 నెగెటివ్ సర్టిఫికెట్ తప్పనిసరని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. జనవరి1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందన్నారు. ఈ ఆరు దేశాల నుంచి వచ్చే వారు ప్రయాణానికి 72 గంటల ముందు కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలి. నెగెటివ్ రిపోర్టును ఎయిర్ సువిధ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇతర దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో ర్యాండమ్‌గా 2శాతం మందికి విమానాశ్రయాల్లోనే కరోనా పరీక్షలు నిర్వహిస్తారు. భారత్‌లో ఇప్పటికే 268 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. ఈ సంఖ్య తక్కువే అయినా రెండురోజుల్లో 34 నుంచి ఈ స్థాయికి పెరగడం గత ప్రమాద కాలాన్ని గుర్తించాలి. పాజిటివిటీ రేటు 0.11శాతం ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. ప్రస్తుతం 3,552 యాక్టివ్ కేసులున్నట్లు పేర్కొంది. బిహార్‌లో కరోనా కేసులు 10రెట్లు పెరిగాయని గత వారాంతంతో పోలిస్తే గురువారం 14 కేసులు నమోదైనట్లు అధికారులు వివరించారు. చైనాలో కరోనా ఉధృతి కొనసాగుతుండగా.. జపాన్‌లో ఒక్కరోజులో 415 మరణాలు నమోదయ్యాయి. చైనా నుంచి వచ్చే ప్రయాణికులపై ఆంక్షలు విధిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే భారత్ సహా.. జపాన్, అమెరికా, తైవాన్, మలేసియా, సింగపూర్ దేశాలు చైనా నుంచి వచ్చే ప్రయాణికులకు కొవిడ్–19 నెగటివ్ సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేశాయి. ఇటలీ కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. ఐరోపా సమాఖ్య(ఈయూ) కూడా ఆంక్షలకు సిద్ధమవ్వాలని ఇటలీ కోరింది. దీనిపై ఈయూలో చర్చ జరిగినా.. చైనా నుంచి వచ్చే ప్రయాణికులపై ఆంక్షలు అక్కర్లేదని ప్రాథమికంగా నిర్ణయించాయి. ఇప్పటికే ఒమిక్రాన్, బీఎఫ్.7 వేరియంట్లు ఐరోపాలో ఉన్నాయని, వాటి ప్రభావం పెద్దగా లేనందునే ఆంక్షల యోచన చేయడం లేదని ఈయూ ప్రతినిధులు స్పష్టం చేశారు. కొత్త వేరియంట్ భయాల నేపథ్యంలో ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా కాపాడేందుకు తగిన ప్రణాళికలను రూపొం దించాలి. గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని మరింత పటిష్టంగా కార్యాచరణ చేయాలి. పేదలకు ఆహారధాన్యాలతో పాటు, వైద్యం కోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలి. ప్రజలకు పనులు లేకుంటే..బయటకు వెళ్లకుంటే వచ్చే పరిస్థితి ఇదే. పలు నివేదికలు చాలా ప్రమాదకరమైన వేరియంట్ ఏమికాదనీ, వ్యాప్తి అధికంగా ఉన్నా.. రోగిపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంటున్నాయి. చైనా, జపాన్ తదితర దేశాల్లో ఈ వేరియంట్ వ్యాప్తి అత్యంత వేగంగా కొనసాగుతోంది. దీంతో కొత్త కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.

మిగతా... 2లో

# న్యూ ఇయర్ వేడుకల జోష్

నేటి అర్ధరాత్రి వరకు మెట్రో సేవలు

ప్రత్యేక ప్యాకేజీలతో సిద్ధం అయిన సిటీ

రూల్స్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవన్న పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** న్యూ ఇయర్ సందర్భంగా మెట్రో రైళ్ల సమయాన్ని అర్ధరాత్రి ఒంటిగంట వరకు పొడిగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో అధికారులు తెలిపారు. జనవరి ఒకటో తేదీ అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మొదటి స్టేషన్‌లో అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రో సర్వీసులు అందుబాటు ఉంటాయి. అలాగే చివరి స్టేషన్ చేరే వరకు అర్ధరాత్రి 2 గంటల వరకు మెట్రో సేవలు వినియోగించుకోవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడకుండా



మెట్రో సేవలు ఉపయోగించుకోవాలి అధికారులు తెలిపారు. మెట్రోలో ప్రయాణికులను ఇబ్బందులు

మిగతా... 2లో

## ఆంగ్‌సాన్ సూకీకి మరో ఏడేళ్ల జైలు

- దేశ మిలటరీ కోర్టు తీర్పు



**న్యూఢిల్లీ,డిసెంబర్30(ప్రజామంటలు):** ఆంగ్ సాన్ సూకీకి మరో ఏడేళ్ల జైలుశిక్షను విధిస్తూ ఆ దేశ మిలటరీ కోర్టు తీర్పు చెప్పింది. ఐదు అవినీతి కేసుల్లో సూకీ దోషిగా ఉంది. ఆంగ్ సాన్ సూకీని 2021 ఫిబ్రవరిలో అరెస్ట్ చేశారు. మయన్మార్ నాయకురాలుగా ఉన్న సమయంలో హెలికాప్టర్ లీజుకు తీసుకున్న కేసులో అరెస్ట్ చేశారు. పాతకేసులన్నీ మళ్లీ విచారించిన మిలటరీ కోర్టు మరో ఐదు కేసుల్లోఆమెకు శిక్షను ఏడేండ్లు పొడిగించారు. అన్ని కేసుల్లో కలిపి మొత్తం 15 ఏండ్లు

మిగతా... 2లో

## తెలంగాణ రాష్ట్రంలో కొలువుల జాతర

- 1365 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ
- 5,204 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కొలువుల జాతర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదల కాగా, తాజాగా గ్రూప్–3 నోటిఫికేషన్ విడుదలైంది. 1365 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు జనవరి 24 నుంచి ఫిబ్రవరి 23వ తేదీ మధ్యలో

మిగతా... 2లో

- రాష్ట్రంలో పంటలకు నష్టపరిహారం, మద్దత ధరలు ఏవీ
- రైతు ప్రభుత్వం అంటూ ప్రచారాలు చేసుకొంటే ఎలా
- మీడియా సమావేశంలో మాజీ పిసిసి చీఫ్ పొన్నాల

### రైతులకు బేడీలు వేసిన విషయం
## కేసీఆర్ మర్చిపోయారా..?

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ దోచుకున్న డబ్బు తాత్కాలికమేనని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. దీనిని ఎప్పికైనా కక్కాల్సిందేనని అన్నారు. కేసీఆర్ రైతు రాజ్యం తెస్తానంటుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు బేడీలు వేసిన విషయం కేసీఆర్ మర్చిపోయారా..?

మిగతా... 2లో

## ప్రజానాడి




### కేసీఆర్ హఠావో..
# తెలంగాణ బచావో

- లక్ష్యం 90 అసెంబ్లీ సీట్లు
- అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా బస్సు యాత్ర
- 16 నుంచి బండి సంజయ్ నియోజకవర్గాల పర్యటన
- కెసిఆర్ ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్ వేస్తాం
- 90 అసెంబ్లీ సీట్లు లక్ష్యంగా బిజెపి రూట్‌మ్యాప్
- కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో నినాదంతో ప్రజల్లోకి
- బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా బీజేపీ బస్సు యాత్రకు ప్లాన్ చేస్తోంది. జనవరి 16 నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ నియోజకవర్గాల పర్యటన తర్వాత బస్సు యాత్రకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. బండి సంజయ్, బీజేపీ సీనియర్ నేతలు వేర్వేరుగా యాత్రలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. బస్సు యాత్రలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో మీటింగ్స్, పబ్లిక్ మీటింగ్స్ పెట్టాలని నిర్ణయించింది. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ జనంలోకి వెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. ఒక పార్లమెంట్ నియోజక వర్గంలో 7 అసెంబ్లీ స్థానాల్లో బస్సు యాత్రలు ఉండేలా బీజేపీ కార్యచరణ రూపొందిస్తోంది. అసెంబ్లీ నియోజక వర్గాల్లో యాత్ర పూర్తి అయ్యాక పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రానికి చేరుకుని భారీ బహిరంగా నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. ఇదిలావుంటే కేసీఆర్ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ వేస్తామని

మిగతా... 2లో



# దుబ్బాకలో పొలిటికల్ హీట్...

- దుబ్బాకలో ఉద్రిక్తతల మధ్య బస్టాండ్ ప్రారంభం
- పోటాపోటీగా నినాదాలు చేసుకున్న బిఆర్ఎస్, బిజెపి
- మంత్రుల రాకతో పెరిగిన మాటల యుద్ధం
- సర్దిచెప్పిన మంత్రి, ఎమ్మెల్యేలు

**సిద్దిపేట,డిసెంబర్30(ప్రజామంటలు):** దుబ్బాక కొత్త బస్టాండ్‌ను ఉద్రిక్తతల మధ్యే ప్రారంభించారు. దుబ్బాకలో కొత్తగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. బస్టాండ్ ప్రారంభంపై ఉదయం నుంచి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనటంతో.. పోలీసు అధికారులు ఎవరినీ అనుమతించలేదు. కేవలం ఐడీ కార్డులు ఉన్నవారిని మాత్రమే బస్టాండ్ ప్రారంభోత్సవానికి

మిగతా... 2లో

# న్యూ ఇయర్ వేడుకల జోష్

(మొదటి పేజీ తరువాయి)
పెడితే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మరోవైపు న్యూఇయర్ వేడుకలకు హైదరాబాద్ సిద్ధమవుతోంది. కరోనాతో రెండేళ్లు న్యూఇయర్ ఈవెంట్స్‌కు దూరంగా ఉన్న జనం.. ఈసారి మాత్రం గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. నేటిరాత్రి జరిగే వేడుకల కోసం ఈవెంట్ ఆర్గనైజర్స్ భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ లిమిటెడ్ ఫుడ్, అన్ లిమిటెడ్ లిక్కర్‌తో.. ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించి ప్రజలను అట్రాక్ట్ చేస్తున్నారు. థండర్ స్టైక్ పార్క్‌లో సింగర్ రామ్ మిరియాల పాటలతో అలరించనున్నారు. కంట్రీక్లబ్‌లో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో డీజే ఆసిఫ్ ఇక్బాల్, గాయని అలీషా చినాయ్, అభిజిత్ సావంత్, బాంబే వైకింగ్స్, సినీతార స్నేహగుప్తా పాల్గొంటున్నారు. నోవాటెల్‌లో ఆర్టిస్ట్ ఎమ్ కెషిఫ్ట్ లైవ్ బ్యాండ్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి స్టేడియంలో డిజేషాన్, ఆర్యన్ గాలా, రికాయాలు సందడి చేయనున్నారు. ఓం కన్వెన్షన్‌లో దర్శన్ రావల్‌తో వేడుక నిర్వహిస్తున్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లోని గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో డీజే షరాన్, అమిర్‌లు అతిథులను ఉత్సాహపరచనున్నారు. వందర్‌లాలో.. సన్ బర్న్ ఈవెంట్ నిర్వహిస్తోంది. మరోవైపు న్యూఇయర్ ఈవెంట్స్‌పై ఈసారి గట్టి నిఘా పెట్టామని పోలీసులు చెబుతున్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వేడుకలకు పర్మిషన్ ఉందన్నారు. రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. ఇదిలావుంటే న్యూఇయర్ సందర్భంగా ప్రతి ఒక్కరు రూల్స్ పాటించాలని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి స్పష్టం చేశారు. దుర్గం చెరువు ఫ్లై ఓవర్ తప్ప అన్ని ఫ్లై ఓవర్స్ మూసివేస్తామని చెప్పారు. మాదాపూర్ జోన్‌లో 60 స్పెషల్ ఈవెంట్స్‌కి పర్మిషన్ ఇచ్చామన్నారు. ఈవెంట్స్ ఆర్గనైజర్స్‌తో ఇప్పటికే మీటింగ్ కండెక్ట్ చేశామని.. ఈవెంట్స్‌లో డ్రగ్స్ దొరికితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈవెంట్స్‌కి వచ్చేవారు డ్రింక్ చేసి ఉంటే ఆర్గనైజర్స్ వారికి డ్రైవర్స్‌ని ప్రొవైడ్ చేయాలని సూచించారు. ఔట్ డోర్‌లో జరిగే ఈవెంట్స్ కి డీజే పర్మిషన్ లేదన్నారు. సైబరాబాద్ పరిధిలో ఉన్న అన్ని ఫ్లై ఓవర్లను రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు క్లోజ్‌చేయనున్నారు.

# కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో

(మొదటి పేజీ తరువాయి)
బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు. 90 అసెంబ్లీ, 400 పార్లమెంట్ స్థానాలే లక్ష్యంగా బీజేపీ రూట్ మ్యాప్ సిద్ధమైందని చెప్పారు. 'కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో' పేరుతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలకు ఉచిత వైద్యం, విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. ఏప్రిల్ నెలలో తెలంగాణలో జరిగే బీజేపీ భారీ బహిరంగ సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లేదా బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ బహిరంగ సభలోనే కేసీఆర్ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్‌ను విడుదల చేస్తామని వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలోనూ బీజేపీ టికెట్ కోసం నలుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ చెప్పారు. తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాలే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించామని వెల్లడించారు. గతంలో గెలవని 160 పార్లమెంట్ స్థానాలపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందన్నారు. తెలంగాణలో అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపు కోసం నాలుగంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. రానున్న నెల రోజుల్లో గ్రామ స్థాయిలో పది వేల స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. మూడు నెలల కాలంలో వేల సంఖ్యలో మండల, జిల్లా స్థాయిలో మీటింగ్స్ ఉంటాయని, జనవరి 20నుంచి ప్రజా గోస.. బీజేపీ భరోసా కార్యక్రమంతో ప్రజల్లోకి వెళతామని చెప్పారు. సీఎం కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకుంటోందన్న విధానాన్ని ప్రజలకు వివరిస్తామని లక్ష్మణ్ అన్నారు. కేంద్రం పంచాయతీలకు ఇస్తోన్న నిధులను దోచుకుంటున్నారని బీఆర్ఎస్ సర్పంచ్ లే చెప్తున్నారన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలవటమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు. తన మాతృమూర్తి హీరాబెన్ పెంపకంతోనే ప్రధాని నరేంద్ర మోడీ కర్మయోగిగా మారారని, బాల్యంలో తన తల్లి కష్టాలు చూసి మహిళల కోసం అనేక పథకాలు తీసుకొచ్చిన గొప్ప నేత మోడీ అని ఎంపీ లక్ష్మణ్ కొనియాడారు.

## ఆంగ్‌సాన్ సూకీకి మరో ఏడేళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)
సూకీ జైలు శిక్ష అనుభవించనున్నారు. నోబెల్ ప్రైజ్ విజేత అయిన ఆంగ్‌సాన్ సూకీ మయన్మార్‌లో ప్రజాస్వామ్యం కోసం దశాబ్దాలుగా పోరాటం చేశారు. ఆమె తన రాజకీయ జీవితంలో చాలా వరకు జైలులోనే గడిపారు. మయన్మార్‌లోని మిలిటరీ ప్రభుత్వం ఆమెను వివిధ కేసుల్లో జైలు ఉంచింది. సూకీ 2015 నుంచి మయన్మార్‌లో ఐదేళ్ల పాటు ప్రజాస్వామికంగా పాలన చేశారు. అది వరకు ఉన్న 49 ఏళ్ల మిలిటరీ పాలనకు మంగళం పాడారు. ఆమెను అనేక కేసుల్లో ఇరికించారు. కొవిడ్19 ఆంక్షలు ఉల్లంఘించి ప్రచారం చేయడం, అక్రమంగా రేడియో పరికరం కలిగి ఉండడం, రెచ్చగొట్టడం, ప్రభుత్వ రహస్య చట్టాన్ని ఉల్లంఘించడం, దేశ ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేయడం వంటి వివిధ రకాల నేరాభియోగాలను ఆమెపై సైనిక ప్రభుత్వం మోపింది.

## తెలంగాణ రాష్ట్రంలో కొలువుల జాతర

(మొదటి పేజీ తరువాయి)
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. 783 గ్రూప్-2 పోస్టులకు నిన్న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. తదితర వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌పిఎస్ గవర్నమెంట్ ఇన్ అనే వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చు. ఇప్పటికే గ్రూప్-1, గ్రూప్-4 నోటిఫికేషన్లు విడుదలైన సంగతి తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాలు కూడా త్వరలోనే విడుదల కానున్నాయి. హాస్టల్ వార్డన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. హార్టికల్చర్, వెటర్నరీ శాఖల్లో కూడా కొలువుల భర్తీకి ప్రకటనలు వెలువడ్డాయి. మరోవైపు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల భర్తీకి పక్రియ కొనసాగిస్తోంది. పోలీసు ఉద్యోగాల భర్తీ పక్రియలో భాగంగా ఫిజికల్ ఈవెంట్స్ కొనసాగుతున్నాయి. మొత్తంగా తెలంగాణలో కొలువుల జాతర కొనసాగుతోంది.

**వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ**

తెలంగాణలో కొలువుల జాతర కొనసాగుతూనే ఉంది. న్యూఇయర్ వేళ నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త వినిపించింది. 5,204 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు జనవరి 25 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. డీఎంఈ, డీహెచ్ పరిధిలో 3,823 పోస్టులను భర్తీ చేయనున్నారు. వైద్య విధాన పరిషత్‌లో 757 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీల వివరాలు ఇలావున్నాయి. డీఎంఈ, డీహెచ్‌లో 3,823, వైద్య విధాన పరిషత్ - 757, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ -81,డిజబుల్డ్, సీనియర్ సిటిజెన్స్ వేల్ఫేర్ - 8, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్స్- 127, ఖసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్- 197ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్- 74, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్- 124,తెలంగాణ రెసిడెన్షియల్స్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ - 13 ఖాళీలు ఉన్నాయి.

## సిఎం కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)
అయితే ఆమె ఆరోగ్యం విషమించడంతో ఇవాళ ఉదయం తుదిశ్వాస విడిచారు. హీరాబెన్ మృతిపట్ల మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ సంతాపం తెలిపారు.

## కర్మయోగిలా విలువలకు కట్టుబడిన జీవితం ఆమెది

(మొదటి పేజీ తరువాయి)
నిండునూరేళ్లు పూర్తి చేసుకుని ఈశ్వరుడి చెంతకు చేరారని మోడీ భావోద్వేగానికి గురయ్యారు. ఆమె జీవిత ప్రయాణం ఓ తపస్సు లాంటిదని, సన్యాసిలా, కర్మయోగిలా, విలువలకు కట్టుబడిన వ్యక్తిలా నిస్వార్థ జీవితాన్ని గడిపారని చెప్పారు. ఆమెలో



త్రిమూర్తులు ఉన్నట్లు భావిస్తున్నానని ప్రధాని మోడీ ట్విటర్‌లో తెలిపారు. తన మాతృమూర్తి హీరాబెన్ కన్నుమూతపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భావోద్వేగ ట్వీట్ చేశారు. 'నా తల్లి వందేళ్ల జీవితాన్ని పూర్తి చేసుకుని దేవుడి చెంతకు చేరారు. ఆమె జీవిత ప్రయాణం ఓ తపస్సులాంటిది. సన్యాసిలా, కర్మయోగిలా, విలువలకు కట్టుబడిన వ్యక్తిలా నిస్వార్థ జీవితాన్ని గడిపారు. ఆమెలో త్రిమూర్తులు ఉన్నట్లు భావిస్తున్నా' అని ప్రధాని మోడీ ట్విటర్‌లో తెలిపారు. ఇటీవల అనారోగ్యానికి గురైన హీరా బెన్‌ను.. రెండురోజుల క్రితం అహ్మదాబాద్‌లోని యూఎన్ మెహతా ఆస్పత్రిలో చేర్చారు. ఆమె ఆరోగ్యం కుదుట పడుతున్నట్లు వైద్యులు గురువారం వైద్యులు వెల్లడించినప్పటికీ ఇవాళ ఉదయం కన్నుమూశారు.

# ప్రధాని మోడీకి మాతృవియోగం

(మొదటి పేజీ తరువాయి)
వాటికలో ముగిశాయి. కుటుంబసభ్యుల సమక్షంలో వారి సంప్రదాయం ప్రకారం హీరాబెన్ కు తుది వీడ్కోలు పలికారు. మోడీతో పాటు ఆయన సోదరులు కూడా హీరాబెన్ చితికి నిప్పంటించారు. బతికి ఉన్నంతకాలం హీరాబెన్ అత్యంత సాధారణమైన జీవితాన్ని గడిపారు. తన కుమారుడు ప్రధాని అయినప్పటికీ.. ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా ఉండేవారు. అంతే నిరాడంబరంగా ఆమె అంత్యక్రియలు కూడా జరిగాయి. అతికొద్ది మంది కుటుంబ సభ్యులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. అనారోగ్యంతో బాధపడుతున్న హీరాబెన్ బుధవారం ఆస్పత్రిలో చేర్పించిన సంగతి తెలిసిందే. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రధాని మోడీ.. హుటాహుటిన ఆస్పత్రికి వెళ్లి తన తల్లితో మాట్లాడారు. దాదాపు గంటన్నర సేపు ఆమె వద్దే ఉన్నారు. ఆ తర్వాత ఢిల్లీకి వెళ్లారు. హీరాబెన్ ను ఒకటి, రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి ఇంటికి పంపిస్తారని బీజేపీ నేతలు భావించారు. అయితే.. హఠాత్తుగా ఆమె మరణించారన్న వార్త మోడీని తీవ్ర విషాదంలో నెట్టింది. హీరాబెన్ మృతి పట్ల పలువురు బీజేపీ నాయకులు సంతాపం తెలుపుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. మాతృమూర్తి మరణంతో ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ బయల్దేరారు. మరోవైపు ఈరోజు తాను పాల్గొనాల్సిన కార్యక్రమాలన్నింటినీ మోడీ రద్దు చేసుకున్నారు. హీరాబెన్ మృతిపై దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో హీరాబెన్ శత వసంతంలోకి అడుగుపెట్టారు.

ఇటీవల గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆమె ఓటు హక్కు కూడా వినియోగించుకున్నారు. పోలింగ్ కు ముందు మోడీ తన తల్లిని కలిసి ఆమెతో కొంత సమయం గడిపి,తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. గత రెండు రోజుల క్రితం ఆమె అనారోగ్యానికి గురికావడంతో అహ్మదాబాద్‌లోని యు.ఎన్.మెహతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న హీరాబెన్ ఆరోగ్యం విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఇటీవలే హీరాబెన్ 100వ పుట్టినరోజు జరుపుకున్నారు.

## రైతులకు బేడీలు వేసిన విషయం
# కేసీఆర్ మర్చిపోయారా..?

(మొదటి పేజీ తరువాయి)
అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతు రాజ్యంలో రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే 16 లక్షల మంది రైతుల ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయని చెప్పారు. రైతులు బయట అధిక వడ్డీలకు డబ్బు తెచ్చుకుని అప్పుల పాలయ్యారని ఆరోపించారు. పంట నష్టపరిహారం, మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. రైతుల దగ్గర మిల్లర్లు వడ్లు కొన్నాక.. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోందని, ఈ పద్ధతి రైతుకు నష్టం చేసి, మిల్లర్లకు మేలు చేయడమే అని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చానని చెప్పే దమ్ము కేసీఆర్ కు లేదని పొన్నాల వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కొత్తగా ఎన్ని ఎకరాలకు నీళ్ళు ఇస్తున్నారో లెక్కలు ఎందుకు చెప్పడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, దళితులకు మూడు ఎకరాల భూమి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్ళలో అవినీతి జరిగిందని, దీనిపై చర్చకు సిద్ధమా..? అని సవాల్ చేశారు. 'కేసీఆర్ ప్రభుత్వంలో ఏ రంగంలో అయిన అభివృద్ధి, అవినీతిపై చర్చకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా..' అంటూ పొన్నాల సవాల్ విసిరారు. 'తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఉందా..? బీఆర్ఎస్ జెడ్పీటీసీ గొడ్డలితో నరుకుతా అంటూ రోడ్డుపై తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు' అని మండిపడ్డారు. కేసీఆర్ ఎంత డబ్బు దోచుకున్నా అది శాశ్వతం కాదని..మిషన్ కాకతీయలో కావాల్సినంత దోపిడీ చేశారు.ఇక మిగిలింది ఏం లేదని పొన్నాల



తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. ఫాంహౌస్ ముఖ్యమంత్రి దేశ ప్రయోజనాలు కాపాడుతా అంటే నవ్వొస్తుందన్నారు. ఇక బీజేపీ అభివృద్ధి గురించి మాట్లాడదు..రాజకీయాలే ముఖ్యం అన్నారు. ఉపాధి హామీకి నిధులు తగ్గించారని.. జీఎస్టీ బాగా వసూలు చేస్తున్నామని బీజేపీ నేతలు సంబరపడుతున్నారు.. భారం పేదల ప్రజలపై వేసి.. మీరు ఆనందపడు తున్నారని విమర్శించారు. 8 రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని కూలగొట్టి..ప్రజాస్వామ్యం గురించి బీజేపీ మాట్లా డడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ ఇతర పార్టీల నేతలను చేర్చుకుంటాం అనటం సిగ్గుచేటు అని పొన్నాల విమర్శించారు.

# దుబ్బాకలో పొలిటికల్ హీట్...

(మొదటి పేజీ తరువాయి)
అనుమతిచ్చారు. బస్టాండ్ దగ్గరకు చేరుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీగా నినాదాలు చేయటంతో బస్టాండ్ దగ్గర టెన్షన్ వాతావరణం నెలకొంది. కార్యకర్తల నినాదాల మధ్యనే మంత్రులు బస్టాండ్‌ను ప్రారంభించారు.



గతంలో దుబ్బాక ఎన్నికల్లో బస్టాండే టార్గెట్‌గా ఎన్నికల ప్రచారం సాగింది. ఇచ్చిన హామీ మేరకే బస్టాండ్ పూర్తి చేశామని బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అంటే... తాను కట్టడటం వల్లే నిర్మాణం త్వరగా పూర్తి చేశారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు చెబుతున్నారు. మొత్తంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్‌లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాటతో టెన్షన్ వాతావరణం నెలకొంది. గోడౌన్ ప్రారంభోత్సవానికి మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ వచ్చిన సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. రెండు పార్టీల కార్యకర్తలకు మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సర్ది చెప్పారు. దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో కొత్త బస్టాండ్ నిర్మిస్తామని బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు అప్పట్లో ప్రజలకు హామీ ఇచ్చాయి. ఇచ్చిన హామీ మేరకు.. రూ. 4 కోట్ల వ్యయంతో ఏడాదిన్నర కాలంలోనే బస్టాండ్ నిర్మాణం పూర్తి చేశారు. ఈ క్రమంలో బస్టాండ్ క్రెడిన్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఉప ఎన్నికలో ఇచ్చిన హామీని నెరవేర్చామని బీఆర్ఎస్ నేతలు చెబుతుంటే.. తాను అసెంబ్లీలో ప్రస్తావించడం వల్లే బస్టాండ్ పూర్తైందని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. ఈ నేపథ్యంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఇద్దరు నేతలు రాజీనామాల సిద్ధమా అంటూ సవాళ్ల కూడా విసుకున్నారు. కౌన్సిలర్‌గా గెలిచే సత్తా ఉందా అన్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి సవాల్‌కు దుబ్బాకలో చూసుకుందామంటూ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. పోలీసులు లేకుండా దుబ్బాక రావాలంటూ ఆయన కామెంట్ చేశారు. దీంతో గత కొన్ని రోజులుగా దుబ్బాకలో పొలిటికల్ హీట్ పెరిగింది. క్రమంలో దుబ్బాక నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్‌లతో పాటు స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ సైతం హాజరయ్యారు. ముందుగా హబ్సిపూర్‌లో గోడౌన్ ప్రారంభించారు. అక్కడి నుంచి దుబ్బాక బస్టాండ్ ప్రారంభించేందుకు ఇరు పార్టీల కార్యకర్తలు బైక్ ర్యాలీలకు సిద్ధమయ్యారు. ఈక్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య తోపులాట చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతున్న సమయంలో మంత్రి హరీశ్, ఎమ్మెల్యే రఘునందన్ రావు కలుగజేసుకొని ఇరు పార్టీల నేతలను శాంతిపజేసే ప్రయత్నం చేశారు. అనంతరం అక్కడి నుంచి దుబ్బాక బస్టాండ్‌ను ప్రారంభించేందుకు బయల్దేరి వెళ్లారు. బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు పోటాపోటీ ర్యాలీల నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. నూతన బస్టాండ్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బస్టాండ్‌లోకి బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలకు అనుమతి నిషేధించారు. బస్టాండ్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్లకు డ్రెస్‌కోడ్ పెట్టి వారిని మాత్రమే అనుమతిస్తున్నారు.

## జాగ్రత్తే.. రక్షణ..!



మొదటి పేజీ తరువాయి..
బిఎఫ్ 7 వేరియంట్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ దేశాలన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే అన్ని దేశాలు అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో దేశంలో మరోమారు ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కొత్త వేరియంట్‌కు అనుగుణంగా ఔషధాలను సిద్దం చేయాలి. ఆక్సిజన్ సిలిండర్లను సిద్దం చేయాలి. ప్రజలకు ధనరూపంలో కూడా అసవరమైన చర్యలకు ఉపక్రమించాలి. రాష్ట్రాలతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలి. కేవలం హెచ్చరికలు చేసి ఊరుకుంటే సరిపోదు. పండగలు వస్తున్నందున ..న్యూ ఇయర్ వేడుకల పైనా ఆంక్షలు విధించాలి. విచ్చలవిడిగా ప్రజలు గుమిగూడకుండా చేయాలి. ప్రజలను నిరంతరం చైతన్యం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలి. అప్పుడే ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలం.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

(మొదటి పేజీ తరువాయి)
జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు. ఆలయం వద్ద అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వయంభువు లక్ష్మీ నరసింహస్వామివారిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దర్శించుకున్నారు. దర్శనానంతరం రాష్ట్రపతికి ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం అందిచంగా, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత యాదాద్రి ప్రధాన ఆలయ పరిసరాలను రాష్ట్రపతి పరిశీలించారు. అద్దాల మండపం, ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉన్నారు. కాగా, యాదగిరిగుట్టను సందర్శించిన ఐదో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కావడం గమనార్హం. హైదరాబాద్ నుంచి గవర్నర్ తమిళిసైతో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్రమంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో అర్చకులు



రాష్ట్రపతిని ఆహ్వానించారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# తెలంగాణ ఏర్పడ్డ తరవాతే కులవృత్తులకు పెద్దపీట

**గోపాలమిత్రలకు జీతాలను భారీగాపెంచిన కెసిఆర్**

**రక్తదాన శిబిరం ప్రారంభించిన మంత్రి శ్రీనివాసగౌడ్**

**మహబూబ్‌నగర్,డిసెంబర్30(ప్రజామంటలు):** తెలంగాణ ఏర్పడిన తర్వాతే కులవృత్తులకు న్యాయం జరుగుతున్నదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గోపాల మిత్రలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. మహబూబ్‌నగర్‌లోని బండమీదిపల్లిలోని పరిశోధనా కేంద్రం ఎక్కడికీ తరలిపోదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో గోపాలమిత్రల వేతనం రూ.3 వేలు మాత్రమే ఉండేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత దానిని రూ.11 వేలకు పెంచామన్నారు. గోపాల మిత్రల సేవలు విస్తరించడంతోనే పశుసంపద పెరిగి పాల ఉత్పత్తిలో రాష్ట్రం ముందుందని చెప్పారు. పాడి పరిశ్రమను ఇంకా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. గోపాల మిత్రల సేవలు ఎంతో విలువైనవని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో తాము సంతోషంగా ఉన్నామని, గుర్తింపు, గౌరవం లభిస్తున్నాయని గోపాల



మిత్రలు పేర్కొనడం సంతోషకరమన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానానికి తీసుకుపోవడమే తమ లక్ష్యమని మంత్రి చెప్పారు. అందులో భాగంగానే గతంలో ఎప్పుడూ జరగనంత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో నూతన కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణం కోసం వెటర్నరీ పాలిటెక్నిక్ సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించామని, దానికి బదులుగా పశు పరిశోధన కేంద్రానికి 20 ఎకరాల భూమిని కేటాయిస్తున్నామని తెలిపారు. వెటర్నరీ పాలిటెక్నిక్, పశుపరిశోధన కేంద్రం ఇక్కడి నుంచి తరలిపోతున్నాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఎక్కడికీ తరలించడం లేదని స్పష్టం చేశారు.

## మినీ స్టేడియంను
## ప్రారంభించిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

**మల్లాపూర్ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలో మినీ స్టేడియం ను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జడ్పీ చైర్మన్ దావ వసంత ప్రారంభించారు. అనంతరం మన నాయకుడు డా. కల్వకుంట్ల సంజయ్



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్పీ చైర్మన్ దావ వసంత, కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... యువతకు విద్య ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు యువత విద్యతో పాటు, క్రీడల పైన ఆసక్తి చూపాలని, క్రీడల వలన ఆరోగ్యం, ఉల్లాసం, ఆత్మ స్థైర్యం నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ కుటుంబాన్ని
## పరామర్శించిన ఎంపీడీవో భాస్కర్

**భీమదేవరపల్లి డిసెంబర్ 29 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో కారోబార్ విజయ్ ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, ఎంపిఓ నాగరాజు



పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు గ్రామ పంచాయతీ తరపున 5000 రూపాయలు, 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్ల కౌసల్య వీరారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గుడికందుల మధు, వార్డు సభ్యులు గిన్నారపు కుమార్, అశోక్, శ్రీదేవి, స్వరూప, కళ్యాణి పాల్గొన్నారు.

## పిలటలి స్టాంప్ డిజైన్ కాంపిటీషన్ లో
## ప్రతిభ చూపిన జిల్లా విద్యార్థిని 'సాయికృతి'

**హన్మకొండ డిసెంబర్ (ప్రజామంటలు):** ఆజాధికా అమృత్ మహోత్సవం లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో పిలటలి స్టాంప్ డిజైన్ కాంపిటీషన్ ను అక్టోబర్




నెలలో నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది. దీనికి గాను జె.ఎస్.ఎమ్. స్కూల్ విద్యార్థిని ఏ. సాయికృతి 8 వ తరగతి డిజైన్ సెలెక్ట్ కావడం జరిగినది దీనికిగాను నగదు 2000 రూపాయలు మరియు జ్ఞాపికను పోస్టల్ ఇన్స్పెక్టర్ కె హరికృష్ణ, హన్మకొండ పోస్టుమాస్టర్ కె సుబ్రహ్మణ్యం అందజేశారు. విద్యార్థిని సాయికృతి ని పలువురు అభినందించారు.



**బుద్ధ అనిల్ పుట్టినరోజున జనగామ లోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. పాల్గొన్న జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, ఫౌండేషన్ ప్రతినిధులు కేతన్ బిట్టు, బింగి నరసింహులు, సల్ల మహేష్, చాడ ఆశిష్ బబ్లు.**

## ఎమ్మెల్యే సహకారంతో
# అభివృద్ధి చెందుతున్న గునుకులపల్లి గ్రామపంచాయతీ

### పెద్ద గ్రామ పంచాయితీలతో పోటీ

**చిగురుమామిడి డిసెంబర్ 30 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ చిన్న పల్లెలు అభివృద్ధి చెందాలని నూతన గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. అందులో భాగంగానే మండలంలో ఒకే ఒక నూతన గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయడం జరిగింది..అభివృద్ధి చెందుతున్న నూతన గ్రామ పంచాయితీ పై స్పెషల్ స్టోరీ............

చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ అడగగానే 2018 నూతన గ్రామ పంచాయితీ కి అనుకూలంగా ప్రభుత్వానికి నివేదిక పంపి నూతన గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయడం జరిగింది.అదే సంవత్సరంలో ఇందుర్తి నుండి గునుకులపల్లె, అరకాలపల్లె, కునచలపల్లి ఆమ్లెట్ గ్రామాలను కలుపుతూ గునుకులపల్లె నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్. గ్రామం యొక్క అభివృద్ధిలో ఎమ్మెల్యే నూతన గ్రామపంచాయతీకి అన్ని విధాలుగా అన్ని అంగులతో అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారు. అలాగే ఇటీవలే గునకులపల్లె గ్రామపంచాయతీ నూతన భవనానికి సైతం 20 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కునచ్చుల పల్లే నుండి గునుకులపల్లే కి గ్రావెల్ రోడ్ కోసం 13 లక్షలు రూపాయలు మంజూరు చేయగా పల్లెల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి ద్వారా నూతన ట్రాక్టర్ సైతం కొనుగోలు చేసిన ట్రాక్టర్కు గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోన్ అమౌంట్ సైతం 436000 నాలుగు లక్షల 36వేల రూపాయలు జిల్లా కలెక్టర్ అకౌంట్లో నుంచి కట్టడం జరిగింది ఇలా గ్రామంలో మండలంలోని పెద్ద గ్రామపంచాయతీలతో సమానంగా



అన్ని వసతులను చిన్న గ్రామ పంచాయతీకి సైతం కల్పించడం జరిగింది. గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే సతీష్ కుమార్ కి లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గాద రఘునాథ్ రెడ్డి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అందులో భాగంగా అందరికీ అందుబాటులో ఉండే గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ నూతన గ్రామపంచాయతీ అయిన గురుకులపల్లి గ్రామంలో ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించడం జరుగుతుంది. పెద్ద గ్రామాలతో సమానంగా చిన్న గ్రామ పంచాయతీకి సైతం ఉపాధి హామీ పనితోపాటు రైతులకు వ్యవసాయ భూములలో మామిడి మొక్కలు ఇతర మొక్కలు ఈజీఎస్ లో నాటించడం జరిగింది. అలాగే పల్లె ప్రగతిలో భాగంగా క్రీడా ప్రాంగణం స్మశాన వాటిక వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్లు ఇతరత్రా పనులను ఈజీఎస్ ద్వారా చేయించడం జరిగింది. అలాగే గ్రామంలో ట్రాక్టర్ ద్వారా హరితహారం లో పెట్టిన మొక్కలకు సైతం ఇద్దరు వర్కర్ల ద్వారా ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. పెద్ద గ్రామ పంచాయతీలతో సమానంగా చిన్న గ్రామపంచాయతీకి నూతన బిల్డింగ్ మంజూరు లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (గాదె రఘునాథ్ రెడ్డి) మండలంలోని 17 గ్రామాల్లో అతి చిన్న గ్రామమైన గునుకులపల్లి గ్రామం ఏర్పాటు చేశారు 2018 సంవత్సరంలో ఇప్పుడు గ్రామానికి సైతం నూతన గ్రామపంచాయతీ పక్క భవనం కు రూ. 20 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే కునచ్చులపల్లె నుండి గునుకులపల్లి వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. పెద్ద గ్రామ పంచాయతీలకు సమానంగా అతి చిన్న గ్రామపంచాయతీ గురుకుల పల్లెను సైతం అభివృద్ధిలో ముందు ఉంచాలని కోరుకుంటున్నా అని తెలిపారు.

# అంబేద్కర్ అందరివాడు

### ఓగులాపూర్ లో విగ్రహావిష్కరణలో ఎంపీపీ జడ్పిటిసి

**చిగురుమామిడి డిసెంబర్ 30 ( ప్రజామంటలు):** మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ దాత గ్రామవాసి రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ తాటిపల్లి ఈశ్వర్ అందజేయగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్ లు ఆవిష్కరించారు. ఎంపీటీసీ అందే స్వప్న చిన్న స్వామి, నిధులతో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైటింగ్ సైతం ఆవిష్కరించారు అనంతరం గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరివాడు అని గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ ఆశయ సాధనలకు గ్రామస్తులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామాల్లో పలు సమస్యలు ఉన్నాయని రిటైర్డ్ ఆర్డీవో ఈశ్వరయ్య వారి దృష్టికి తీసుకువెళ్లగా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చేయాలని కోరారు. గ్రామ వాసి అయిన ఈశ్వరయ్య అంబేద్కర్ విగ్రహాన్ని అందజేయడంతో గ్రామస్తులతో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపీడీవో నరసయ్య, గన్నేరువరం ఎస్సై మామిడాల సురేందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, సర్పంచులు సుద్దాల ప్రవీణ్, సన్నీల వెంకటేశం, ముప్పిడి వెంకట నరసింహ రెడ్డి, కోఆప్షన్ మక్బుల్ పాషా, ఎంపీటీసీ అందే స్వప్న చిన్న స్వామి ఉప సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి మాజీ ఎంపీపీ అందే సుజాత, ఓగులాపూర్ మాజీ సర్పంచ్





బోయిన్ మొండయ్య, వార్డు సభ్యులు సంతోష్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు సాంబార్ కొమురయ్య, మామిడి అంజయ్య, పరుశరాములు, బోయిన అశోక్, అందే చిన్న స్వామి, దిలీప్ బాబు ఓగులాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘ యువజన అధ్యక్షులు బోయిన సాయి కిరణ్, తాటిపల్లి కుమారస్వామి, బోయిన శేఖర్, లింగం శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, మోడల్ స్కూల్ టీచర్ జంగిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ఎస్.ఎఫ్.ఐ.
## 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనగామ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగ సమస్యలను గాలికి వదిలేసాయని ఎస్.ఎఫ్.ఐ. జనగామ



జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. గురువారం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ముఖ్అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1970లో కేరళలోని తిరువనంతపురంలో ఆవిర్భవించిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ.) విద్యార్థుల సమస్యలపై విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలను నిర్వహిస్తూ భారతదేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు లవ కుమార్, రమేష్, వంశీ, అర్జున్, పవన్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఐజేయుకు చెందిన
# అభ్యర్థులను వరించిన విజయం

**హన్మకొండ డిసెంబర్ 30 ( ప్రజామంటలు):** జిల్లాలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఉత్కంఠతో చివరకు పోటాపోటీగా జరిగిన ఐజేయుకు చెందిన అధ్యక్ష, కార్యదర్శుల అభ్యర్థులను విజయం వరించింది. ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యులకు సంబంధించి ఓట్ల లెక్కింపు కొనసాగింది. గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికల పోలింగ్ జరిగింది. అధ్యక్ష పదవికి ఇద్దరు, ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు, కోశాధికారి పదవికి ఏడుగురు అభ్యర్థులు, 5 ఉపాధ్యక్ష పదవులకు 20 మంది, 5 సంయుక్త కార్యదర్శుల పదవులకు 14 మంది, 10 కార్యవర్గ సభ్యులకు 30 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. హన్మకొండలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన పోలింగ్ లో 591 మంది ఓటర్లకు గాను 572 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తీవ్ర పోలైన 572 ఓట్లను కౌంటింగ్ అధికారులు రౌండ్ కు 25 చొప్పున 23 రౌండ్లలో లెక్కించారు. పోటాపోటీగా జరిగిన కౌంటింగ్ లో చివరకు అధ్యక్ష పదవికి పోటీపడిన వేముల నాగరాజు, శ్రీధర్ రెడ్డిలో విజయం నాగరాజును వరించింది. ప్రధాన కార్యదర్శి పదవికి బొల్లారపు సదయ్య, కక్కెర్ల అనిల్ పోటీ పడగా సదయ్య



గెలుపొందారు. కోశాధికారిగా పదవికి ఏడుగురు పోటీ పడగా అమర్, రాజ్ కుమార్ మధ్య ప్రధాన పోటీ నెలకొన్నట్లు ఫలితాల ద్వారా తెలుస్తుంది.

## గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో
# ఉచిత పశు వైద్య శిబిరం

**గొల్లపల్లి డిసెంబర్ 30 (ప్రజామంటలు):** గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ, గొల్లపల్లి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ధమ్మన్నపేట్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో 52 రైతుల 280 పశువులకు మందులు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమాండ్లు వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, ప్యాక్స్ చెందొలి ఛైర్మన్ మాధవరావు, మార్కెట్ సభ్యులు వరద రమేష్, సర్పంచ్ మిల్కురి అనసూర్య చంద్రయ్య, ఎంపీటీసీ మాదాసు నంద, పశువైద్య అధికారి, డి. రవీందర్, మార్కెట్ కార్యదర్శి ఎం.డి. ఫైజోద్దీన్, సూపర్ వైజర్ జి. వెంకట్ నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31 రాత్రి అల్లర్లు చేస్తే
# కఠినమైన చర్యలు తప్పవు

**గొల్లపల్లి డిసెంబర్ 30(ప్రజామంటలు):** డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. రాత్రి వేడుకల్లో ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు సృష్టించకూడదని అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్ల పైకి రాకూడదని, డీజే లు సౌండ్ బాక్స్ లు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలగానియకూడదని అన్నారు. యువత ఈ విషయాలను గమనించి ప్రశాంతగా వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 రోజున రాత్రి రోడ్డులపై కేక్ లు కట్ చేయకూడదు.



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదు. రోడ్డులకు బైక్ లు, కార్లు అడ్డుగా పెట్టి సెలబ్రేషన్ లు చేయకూడదు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. మైనర్లు వాహనాలు నడపకూడదు. ఎక్కువ శబ్దం వచ్చే విధంగా సైలెన్సర్లు పెట్టి వాహనాలు నడపకూడదు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపకూడదు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దు కుటుంబానికి బాధ ను మిగల్చకూడదు. నేరస్థుల మీద నిఘా పెంచటం జరిగింది. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తప్పవు అని ఎస్సై దత్తాద్రి తెలిపారు.



**రామకృష్ణ, ఎన్.ఎస్.వి. విద్యాసంస్థల నూతన సంవత్సర 2023 తెలుగు, ఉర్దూ క్యాలండర్ లను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న విద్యాసంస్థల కరస్పాండెంట్లు యాద రామ కృష్ణ, ప్రిన్సిపల్ రాజేందర్, ధరూర్ క్యాంప్ రామాలయం ఛైర్మెన్ బ్రహ్మాండబేరి నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

# నేతల మాయలో ఏటా ఓడిపోతున్న జనం!

ఈ ఏడాదిలో దేశం పెద్దగా ఏ రంగంలోనూ అభివృద్ధిని చూడలేదు. నిరుద్యోగం బాగా పెరిగింది. బిజెపి రాజకీయంగా బలపడినా..దేశంలో ప్రజలు మాత్రం బలహీనమయ్యారు. ఆదానీ, అంబానీల సంపద అనూహ్యంగా పెరిగింది. ప్రజల సగటు ఆదాయం పడిపోయింది. ధరలను అదుపుచేసే విషయంలో ప్రభుత్వం అచేతనంగా ఉండిపోయింది. విద్యా,వైద్యరంగం ఖరీదైన సరకుగా మారింది. ఉక్రెయిన్ యుద్ధం తో చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. అక్కడి నుంచి ప్రాణాలు చేతిలో పెట్టుకుని వచ్చిన విద్యార్థులకు తిరిగి వైద్య విద్యను కల్పించలేదు. పెట్రోల్ గ్యాస్, వంటనూనెల ధరలు దిగిరాలేదు. వ్యవసాయ చట్టాలు రద్దయినా రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు. దేశంలో వనరులున్నా వాటిని ఉపయోగించు కోవడంలో విఫలం అవుతూనే ఉన్నాం. దిగుమతుల కారణంగా దేశంలో ధరలు తాండవిస్తున్నాయి. రూపాయి మారకం విలువ భారీగా పెరిగింది. దీంతో అమెరికాకు వెళ్లి చదవాలనుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారింది. సరికదా మోడీపైనా ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇందుకు తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో ఓటమిని చూడాలి. ఎందుకంటే ఇక్కడ మోడీ ప్రభావం కానరాలేదు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డ కూడా ఇక్కడి వాడే అయినా ప్రజలు ఆదరించలేదు. అలాగే ఢిల్లీలో కూడా బిజెపి ప్రాభవం కోల్పో యింది. 2022వ సంవత్సరం చివరి అంకంలో మోడీకి ఇదో పెద్ద దెబ్బగానే చూడాలి. ఎనిమిదేళ్లలో మోదీ సర్కార్ సాధించిన అభివృద్ధిపై ఇప్పటికే చాలా చర్చ జరిగింది. స్మార్ట్ సిటీలనుంచి మేక్ ఇన్ ఇండియాల వరకూ, అవినీతి నుంచి నల్లధనం నిర్మూలన వరకూ, అచ్చేదిన్ నుంచి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ వంటి నినాదాల వరకూ మోదీ అద్భుత ఫలితాలు సాధించి ఉంటే గనుక దేశ పరిస్థితులు మరోలా ఉండేవి. ఇవన్నీపోయి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ నినాదం వచ్చింది. నినాదాలే తప్ప జనానికి ఒరిగేదేమీ కనిపించడం లేదు. మోడీ నినాదాలపైనా ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లు తోంది. గత కొంత కాలంగా సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి భారీ ఎత్తున సీట్లు కోల్పోతుందనే చర్చలు సాగుతున్నాయి. సర్వేలు కూడా ఇందుకు అనుకూలం గానే ఉన్నాయి. విపక్షపార్టీలన్నీ జతకట్టి ముందుకు సాగి ఉంటే పరిస్థితులు



మరోలా ఉండేవి. కానీ విపక్షాల్లో అనైక్యత కూడా మోడీకి కలిసి వస్తోంది. అలాగే అవి పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా పెద్దగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే డబ్బుల పందేరంలో ఇద్దరు సిఎంలు ఆరితే రారు. రాజకీయాలే తప్ప అభివృద్ధికి కానరావడం లేదు. కనీసం రోడ్లను కూడా వేయలేని దౌర్భాగ్యంలో ఉన్నారు. ఇప్పటికిప్పుడు మోదీ స్థానంలో బిజెపి నుంచి వివిధ పక్షాలు ఆమోదించగలిగిన మరో ప్రత్యామ్నాయ నేత రంగంలోకి వస్తారనే ఆశలులేవు. మోదీ వైఖరి, స్వభావం, కక్షసాధింపు ధోరణి వల్ల ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా ఆయనను వ్యక్తిగతంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకించే పరిస్థితి ఏర్పడింది. మోడీ తీసుకున్న నోట్లరద్దు, జిఎస్టీ నిర్ణయాల వల్ల కలిగిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా అనుభవిస్తుంటే, దాంతో దేశానికి మేలు జరిగిందననే బూటకపు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది కూడా ప్రజల్లోనే కాకుండా స్వపక్షంలోనూ వ్యతిరేకత వస్తోంది. గడ్కరీ లాంటి వారు నర్మగర్భంగా విమర్శలు చేస్తున్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ నాయకులు విఫలం కావడం వల్లనే దేశం ఎప్పుడూ అస్థిరంగా మారుతోంది. అత్యధిక మెజారిటీతో బిజెపిని ప్రజలు రెండుసార్లు ఎన్నుకున్నప్పటికీ దేశంలో స్థిరత్వం సాధించడంలో, వివిధ రాష్ట్రాలను, ముఖ్యమంత్రులను, మెప్పించడంలో, అందరికీ ప్రయోజనకరమైన విధానాలను అమలు చేయడంలో మోడీ విఫలం అయ్యారు. ముఖ్యంగా దేశాన్ని ఒకే త్రాటిపైకి తేవడంలో సఫలం కాలేకపోతున్నారు. అందుకు కావల్సిన సామరస్య దృక్పథాన్ని అనుసరించే బదులు ఆధిపత్య ధోరణిని అనుసరిస్తున్నారు. అధికారమే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రత్యర్థులను నాశనం చేయడం లక్ష్యంగా పనులు చేస్తున్నారు. నిజానికి నరేంద్రమోదీకి ముందు కాంగ్రెస్ నేత ఇందిరాగాంధీకి కూడా అంతే ఆకర్షణ, అంతే మెజారిటీ లభించింది. అయితే ఆమె ఒక నియంతగా వ్యవహరించడం మూలం గా దేశంలో అస్థిరత ఏర్పడింది. ఆ సమయంలో ఇందిరాగాంధీ నిరంకుశ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన ఒక శక్తిగా జనతాపార్టీ ప్రభవించింది. ఆనాడు ప్రతిపక్ష పార్టీలను కలిసికట్టుగా ఒకే వేదికపైకి తేవడం లో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం ఒక శక్తి మంతమైన ఉత్ప్రేరకంగా పనిచేసింది. కానీ నేతల్లో స్వార్థ కారణంగా అది విఫలం అయ్యింది. ఇప్పుడు కెసిఆర్ లేదా మమతా బెనర్జీ లేదా మరోకరు కావచ్చు ఈ తరహా ఐక్యత సాధిస్తారన్న నమ్మకం లేదు. ఎందుకంటే వీరు కూడా అవినీతి చెంతనే పయని స్తున్నారు. వీరికి ఒక స్థిరమైన, సంస్థాగత ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాలనకు ప్రజలు కోరుకుంటున్న ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించక పోతే ఉద్యమ లక్ష్యాలు లేవు. ఉమ్మడి కార్యక్రమం ద్వారా, ఒకే ఎన్నికల గుర్తింపు ద్వారా, ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలన్న సంకల్పం కూడా కానరావడం లేదు. అందుకే మోడీ శిబిరంలో కెసిఆర్ యత్నాలు పెద్దగా కదలిక చూపడం లేదు. అలాగే మోడీని మరింత నిరంకుశంగా చేస్తాయనడంలోనూ సందేహం లేదు. ఎందుకంటే ఉచిత పథకాలను, డబ్బులు పంపిణీని అభివృద్ధిగా చూపుతూ పేదలను పేదలుగా మారుస్తున్నారు. వారికి పినచేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఉపాధి రంగాలను అభివృద్ధి చేయ లేకపోతున్నారు. నేతల్లో కొత్త ఆలోచనలు రావడం లేదు. మూసపద్ధతిలో సాగుతున్న పాలన కారణంగా ఈ నేతలతో నవీన భారత నిర్మాణం అసాధ్యమని చెప్పకతప్పదు. ప్రజలు ఆశిస్తున్న మార్పు కొత్త ఏడాదిలో అయినా కనిపిస్తాయన్న ఆశ లేదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కనువిప్పు

అనగనగా ఒక అడవిలో ఒక తెల్లరంగు ఏనుగు ఉండేది. తన రంగు తెల్లగా ఉందని చాలా గర్వంగా ఉండేది. ఆ గర్వంతో ఇతర జంతువులను బాధపెట్టేది. వారితో స్నేహంగా మెలిగేది కాదు. అడవిలోని జంతువులు తెల్ల ఏనుగు ప్రవర్తన వలన బాధపడేవి. ఒకరోజు ఆ అడవి మార్గం గుండా రాజభటులు వెళుతూ తెల్ల ఏనుగుని చూశారు. ఈ తెల్ల ఏనుగును తమ రాజు గారికి బహుమతిగా ఇస్తే బాగుంటుందని అనుకున్నారు.

ఒక వలను తెచ్చి, ఏనుగును బంధించారు. అప్పటికి మిట్ట మధ్యాహ్నం అవ్వడంతో, రాజభటులు కాస్త అలసిపోయారు. బంధించిన ఏనుగును అక్కడే వదిలి, చెట్టు నీడలో విశ్రమించారు. వారికి నిద్ర



పట్టేసింది. తెల్ల ఏనుగు అరుపులు విని అక్కడికి అడవిలోని జంతువులు కొన్ని వచ్చాయి. వలలో చిక్కిపోయిన తెల్ల ఏనుగును చూసి"అయ్యో" అని అనుకున్నాయి.

తెల్ల ఏనుగు అక్కడకు చేరిన జంతువులతో"నన్నుఎలాగైనా రక్షించండి"అని మొరపెట్టుకొంది. ఒక నక్క ముందుకు వచ్చి"నిన్ను రక్షించే బాధ్యత నాది. నువ్వు కాస్త ఓపిక పట్టు"అని చెప్పి తన మిత్రుడైన ఎలుక దగ్గరకు వెళ్లి"తెల్ల ఏనుగు ను వలలో బంధించారు, మీ సహాయంతో ఏనుగును రక్షించాలి"అని కోరింది. మిత్రుడు మాట విని "అలాగే"అని ఎలుక స్నేహితులైన మరి కొన్ని ఎలుకలను తీసుకుని వచ్చి వలను చక చక కొరి కాయి. తెల్ల ఏనుగు కి బంధ విముక్తి కలిగింది. ఇంతలో సైనికులు నిద్రలేచినప్పటికీ తెల్ల ఏనుగు తమపై కి రావడం చూసి పరుగులంకించారు.

తెల్ల ఏనుగు అక్కడికి చేరిన జంతువులతో"నన్ను మీరంతా క్షమించాలి. నా రంగు చూసుకొని నేను గర్వంతో మీతో స్నేహంగా మెలగలేదు. కానీ మీరు నేను ఆపదలో ఉన్నప్పుడు నన్ను రక్షించారు. మీ రుణం తీర్చలేనిది. నాకు కనువిప్పు కలిగింది." అనీ క్షమాపణ కోరుకుంది. అప్పుడు నక్క"నీవు మా అడవిలోని సహచర జంతువు. నీవు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడం మా బాధ్యత"అని అంది. అప్పటినుండి తెల్ల ఏనుగు అడవిలోని జంతువులతో స్నేహంగా మెలుగుతూ జీవించ సాగింది.

– తూగ.శ్రీజ, 5వ తరగతి, బోరివంక,
కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా

### రచయితలకు మనవి

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రచురించే కథలు, ప్రధానంగా పిల్లల కొరకు ఉద్దేశించబడినవని గమనించగలరు. కథలోని భాష, సంభాషణలు సరళమైన తెలుగులో నీతి వంతమైనవిగా ఉండలాలని కోరుతున్నాం. వాక్యాలు చిన్నవిగా, సంభాషణల రూపంలో ఉంటే మంచిది. అలాగే, ఈ కథలను యూట్యూబ్ లో పెట్టాలని నిర్ణయించాం. త్వరలో యూట్యూబ్ లో పిల్లలకథల కొరకు ఒక ప్రత్యేక చానల్ ను ప్రారంభించనున్నాం. అందుకు అర్హమైన కథలను ఎంచుకొని, తగిన అవసరమైన మార్పులు చేయడం జరుగుతుంది. యూట్యూబ్ లో పెట్టిన విషయం,ఆయా కథా రచయితలకు తెలియజేస్తాం.

ఈ విషయం గమనించి, కథలను అందమైన తెలుగులో సరళంగా, చిన్న చిన్న వాక్యాలతో, సంభాషణలుగా రాసి పంపాల్సిందిగా కోరుతున్నాం. కథల ప్రచురణ కొరకు కనీసం పది, పదిహేను రోజుల సమయం పట్టవచ్చు. చిన్న కథలు, వస్తు ప్రాధాన్యమైన వాటిని తొందరగా ప్రచురించే అవకాశం ఉందని గ్రహించి, సహకరించగలరు.

-సంపాదకులు.

## దేదీప్య

దేదీప్య ఏడో తరగతి చదువుతోంది. ఆమె పేరుకు తగ్గట్టే ఆమె ముఖ వర్చస్సు కూడా దేదీప్యమానంగా మెరిసి పోతుండేది. చదువు మరియు చెస్, క్యారమ్స్ లాంటి ఆటలలో కూడా ముందుండే దేదీప్య అంటే వాళ్ళ మాధ్యమిక పాఠశాలలో అందరికీ చాలా ఇష్టం.

ఆమెకు పాఠశాల తరుపు నుండి మండలం, జిల్లా స్థాయి ఉపన్యాస,చిత్రలేఖనం పోటీలలో కూడా అనేక బహుమతులు వచ్చేవి. దాంతో తోటి విద్యార్థులే కాక ఉపాధ్యాయులు కూడా దేదీప్య పట్ల చాలా




ఆత్మీయతతో ఉండేవారు. ఆమె ఆ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి చదువుతోంది. ఈ ఒక్క యేడు చదివితే తాను మరో పాఠశాలకు వెళ్లి పోవాల్సిందే. ఆమెతో పాటు మరో ఇరవైమంది పిల్లలు కూడా పక్క ఊరిలోని ఉన్నత పాఠశాలలో చేరి పోవాలి.

మగపిల్లలకు పక్కూరికి సైకిళ్ళపై వెళ్ళడమంటే సరదా. అందుకే వారికి ఏ బాధా లేదు. కానీ ఆడపిల్లలకు, దేదీప్యకు మాత్రం ఆ పాఠశాల వదిలిపెట్టి వెళ్ళాలని లేదు. ఆమెకే కాదు ఆమె వెళ్ళడం ఆ పాఠశాలలో ఎవ్వరికీ ఇష్టం లేదు. ఇలా ఉండగా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండలస్థాయిలో "చదువు– వసతులు" అంశంపై ఉపన్యాస పోటీలు జరుగుతున్నాయనీ , దేదీప్య తప్పకుండా పాల్గొనాలనీ మండల విద్యాశాఖాధికారి కబురు పంపారు.

అలా ప్రత్యేక ఆహ్వానం వచ్చినందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంతో సంతోషించింది. దేదీప్యను తీసుకెళ్ళమని ఒక ఉపాధ్యాయుడిని పురమాయించింది. సభ ప్రారంభం అయింది. ఆ జిల్లా కలెక్టర్, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు మరియు గ్రంథాలయాధికారి ఇతర ప్రముఖులు పాల్గొన్న ఆ వేదిక చాలా ప్రత్యేకంగా ఉంది. పోటీ ప్రారంభం అయింది.

కొందరు పిల్లలు వేదిక మీది పెద్దలను చూసి భయపడితే, మరి కొందరు సరైన అభ్యసన లేక సరిగా ఉపన్యసించలేకపోయారు. అధికారులకు అసహనం కలిగింది. ఆ తరువాత దేదీప్య వంతు వచ్చింది. ఆమెను వేదిక మీదికి పిలిచారు. రెండు కాళ్ళూ పోలియోతో చచ్చుబడిపోయిన దేదీప్య చేతుల సహాయంతో భూమిపై దేక్కుంటూ వచ్చింది. మౌత్ ఆమెకు అందుబాటులో పెట్టారు నిర్వాహకులు. వేదిక మీద అందరూ అప్పటికే ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టి చూస్తున్న వాళ్ళు మరింత ఆశ్చర్యానికి లోనయ్యేలా దేదీప్య తన ప్రసంగాన్ని ప్రారంభించింది. 'ముందుగా వేదిక మీద ఉన్న పెద్దలకు నమస్కారాలు తెలియజేసింది. ఆ తరువాత గ్రంథాలయ పితామహుడికి నివాళులు తెలియజేసింది.

"విద్యలేనివాడు– వింత పశువు అంటారు, విద్యార్థిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయుల సేవ అభినందనీయం. మన విద్యావ్యవస్థ నడుస్తున్న విధానంలో చేపట్టిన నూతన మార్పులు, ఆశించే ప్రగతికి సోపానాలు" అంటూ తన ప్రసంగాన్ని ఉగ్రూతలూగించింది. అందరు విద్యార్థులకే కాదు తనలాంటి దివ్యాంగులకోసం "ప్రత్యేక వసతులు కల్పించాల్సిన ఆవశ్యకత" గురించి వివరించింది.

అంతే ఆ ప్రాంగణ మంతా చప్పట్లతో మార్మోగింది. ఆమె ఉపన్యాసం విన్న కలెక్టర్ గారు ఆమె ప్రతిభకు మెచ్చి తప్పక వసతులు కల్పించే దిశగా ఆలోచిస్తానన్నారు.

ప్రథమ బహుమతి పొందిన ఆమెను చూసి వాళ్ళ పాఠశాల గర్వించింది. అంతేకాదు రికార్డు చేయబడిన ఆమె ఉపన్యాసం రాష్ట్రమంతటా వినిపించబడింది. విషయం అందరికి తెలిసింది. స్వయానా ముఖ్యమంత్రి గారు ఆమెను దత్తత తీసుకున్నారు. ఆమె వలన ఆ ఊరిలోనే కాదు అవసరమున్న పలు ప్రాంతాల్లో అన్ని వసతులతో ఉన్నత పాఠశాలలే కాకుండా కళాశాలల స్థాపన కూడా జరిగింది. దివ్యాంగురాలైన దేదీప్య విద్యావ్యవస్థ కే వెలుగులు తెచ్చేలా ఎదిగింది.

– రమాదేవి బాలబోయిన
ములుగు,7893261262

# ఆధునిక భారతదేశానికి రూపశిల్పి మీనన్

## డిసెంబర్ 31... చరిత్ర మరిచిన వి.పి.మీనన్ వర్ధంతి

ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభా శాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా



ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్.వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 – 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కర ణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడంలో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభు త్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు.

బ్రిటీష్, భారతీయ అధికారులచే విశ్వసించ బడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలంలోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్స రాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికు డిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హోం శాఖలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరాడు.1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు.

స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాలయంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించాడు. 1942–47 మధ్య సంస్కర ణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజ కీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితు డయ్యాడు. 1947–51 సంవత్స రాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమించ బడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళి కకు ప్రత్యామ్నాయంగా దేశ విభజ నకు సంబంధించి ఆయన రూపొందించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వ భౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధించిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం.

భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నాయ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహమ్మద్ అలీ జిన్నా అంగీక రించారు. మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంపై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించ దానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహరించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చు కున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారితీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయ డంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్ టౌన్‌లో మరణించాడు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# రైతులకు బేడీలు వేసిన విషయం మరిచారా?

### రాష్ట్రంలో పంటలకు నష్టపరిహారం, మద్దతు ధరలు ఏవీ
### రైతు ప్రభుత్వం అంటూ ప్రచారాలు చేసుకొంటే ఎలా
### మీడియా సమావేశంలో మాజీ పిసిసి చీఫ్ పొన్నాల

**హైదరాబాద్,డిసెంబర్30:** ముఖ్యమంత్రి కేసీఆర్ దోచుకున్న డబ్బు తాత్కాలికమేనని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. దీనిని ఎప్పికైనా కక్కాల్సిందేనని అన్నారు. కేసీఆర్ రైతు రాజ్యం తెస్తానంటుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు బేడీలు వేసిన విషయం కేసీఆర్ మర్చిపోయారా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతు రాజ్యంలో రైతు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే 16 లక్షల మంది రైతుల ఖాతాలు ఫ్రిజ్ అయ్యాయని చెప్పారు. రైతులు బయట అధిక వడ్డీలకు డబ్బు తెచ్చుకుని అప్పుల పాలయ్యారని ఆరోపించారు. పంట నష్టపరిహారం, మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. రైతుల దగ్గర మిల్లర్లు వడ్లు కొన్నాక.. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోందని, ఈ పద్ధతి రైతుకు నష్టం చేసి, మిల్లర్లకు మేలు చేయడమే అని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చానని చెప్పే దమ్ము కేసీఆర్ కు లేదని పొన్నాల వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కొత్తగా ఎన్ని ఎకరాలకు నీళ్ళు ఇస్తున్నారో లెక్కలు ఎందుకు చెప్పడం లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, దళితులకు మూడు ఎకరాల భూమి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్ళలో అవినీతి జరిగిందని, దీనిపై చర్చకు సిద్ధమా..? అని సవాల్ చేశారు. 'కేసీఆర్ ప్రభుత్వంలో ఏ రంగంలో అయిన అభివృద్ధి, అవినీతిపై చర్చకు మేము సిద్ధం.. మీరు సిద్ధమా..' అంటూ పొన్నాల సవాల్ విసిరారు. 'తెలంగాణలో లా అండ్ ఆర్డర్ ఉందా..? బీఆర్ఎస్ జెడ్పీటీసీ గొడ్డలితో నరుకుతా అంటూ రోడ్డుపై తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు' అని మండిపడ్డారు. కేసీఆర్ ఎంత డబ్బు దోచుకున్నా అది శాశ్వతం కాదని..మిషన్ కాకతీయలో కావాల్సినంత దోపిడీ చేశారు.ఇక మిగిలింది ఏం లేదని పొన్నాల తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టడం లేదన్నారు. ఫాంహౌస్ ముఖ్యమంత్రి దేశ ప్రయోజనాలు కాపాడుతా



అంటే నవ్వొస్తుందన్నారు. ఇక బీజేపీ అభివృద్ధి గురించి మాట్లాడదు.. రాజకీయాలే ముఖ్యం అన్నారు. ఉపాధి హామీకి నిధులు తగ్గించారని.. జీఎస్టీ బాగా వసూలు చేస్తున్నామని బీజేపీ నేతలు సంబరపడుతున్నారు.. భారం పేదల ప్రజలపై వేసి.. మీరు ఆనందపడుతున్నారని విమర్శించారు.

8 రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని కూలగొట్టి..ప్రజాస్వామ్యం గురించి బీజేపీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ ఇతర పార్టీల నేతలను చేర్చుకుంటాం అనటం సిగ్గుచేటు అని పొన్నాల విమర్శించారు.

# మాతా శిశుసంరక్షణలో భేష్: యూనిసెఫ్

**హైదరాబాద్,డిసెంబర్30:** తెలంగాణ ప్రభుత్వంపై యునిసెఫ్ ఇండియా ప్రశంసలు కురిపించింది. మాతా శిశువుల సంరక్షణ కోసం తెలంగాణ సర్కార్ చేస్తున్న కృషి అద్భుతమని కొనియాడింది. సురక్షిత డెలివరీల కోసం సిబ్బందికి మిడ్ వైఫరీ కోర్సులో శిక్షణ ఇస్తున్న తీరును యునిసెఫ్ ఇండియా మెచ్చుకున్నది. ఈ నేపథ్యంలో యునిసెఫ్ ఇండియా తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు చేసింది. హైదరాబాద్‌లోని ఓ ఏరియా ఆస్పత్రిలో మిడ్ వైవ్స్ ద్వారా పురుడు పోసుకున్న ఓ శిశువు ఫోటోను యునిసెఫ్ ఇండియా తన ట్విట్టర్ పోస్టులో జత చేసింది.



## బిఆర్ఎస్‌లో చేరిన రిటైర్డ్ ఉద్యోగులు

### తమది ఫ్రెండ్లీ గవర్నమెంట్ అన్న మంత్రి

**మహబూబ్‌నగర్,డిసెంబర్30(ప్రజామంటలు):** మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు రాష్ట్ర ఆబ్కారీ, క్రీడల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పరుగులు పెడుతుందని అన్నారు. ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా ఉంటూ ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తుందని అన్నారు. దేశంలోని ఏ రాష్టాల్లో జరగని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రాఘవరెడ్డి, అచ్చిరెడ్డి, సిరాజుద్దీన్, అంజిరెడ్డి, చిన్నయ్య, వెంకటస్వామి యాదవ్, అయూబ్, చంద్రయ్య గౌడ్ సహా మరికొంత మంది బీఆర్ఎస్ చేరిన సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, కౌన్సిలర్ అనంతరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పిల్లి సురేశ్, జిల్లా గ్రంథాలయ సభ్యురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి మహేందర్ రెడ్డి సేవలు మరువలేనివి

### శాలువా కప్పి సన్మానించిన హోంమంత్రి

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** రాష్ట్రానికి డీజీపీ మహేందర్‌రెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ అన్నారు. మహేందర్‌రెడ్డి శనివారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా మంత్రి శుక్రవారం హైదరాబాద్ లకిడికాపూల్‌లోని తన కార్యాలయంలో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి వివిధ హోదాల్లో మహేందర్ రెడ్డి చక్కటి సేవలందించారని కొనియాడారు. దేశంలోనే రాష్ట్ర పోలీసు శాఖను అగ్రస్థానంలో నిలబెట్టారని ప్రశంసించారు. విధి నిర్వహణలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా, రాష్ట్ర డీజీపీగా, దాదాపు 34 సంవత్సరాల పాటు పోలీసు అధికారిగా అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. డీజీపీగా తెలంగాణ పోలీసు శాఖ ను అగ్రభాగాన నిలిపారని వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, అడిషనల్ డీజీపీ లు జితేందర్, సంజయ్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

### ఫామ్‌హౌజ్ కేసులో

## ముగ్గురు కాంగ్రెస్ వారే

**వారికి పార్టీ మారడం అలవాటయ్యింది**

**పార్టీ మారిన 12మందిపై సిబిఐకి ఫిర్యాదు చేస్తాం: మల్లురవి**

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై సీబీఐ డైరెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు మాజీ ఎంపీ, కాంగ్రెస్



సీనియర్ నేత మల్లు రవి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన వారంతా పదవుఉల పొందారని అన్నారు. 12 మంది ఎమ్మెల్యేలు ఒకే రోజు టీఆర్ఎస్‌లో చేరలేదని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్కోరోజు టీఆర్ఎస్ లో చేరారని వెల్లడించారు. అయినా ఒక పార్టీని మరో పార్టీలో విలీనం చేయొచ్చా?.. అలా చేయడం కుదరదని చెప్పుకొచ్చారు. ఫాంహౌస్ లో ఎమ్మెల్యేల కొనుగోలులో ఉన్న నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వెళ్లినవారేనని తెలిపారు. ఆ ముగ్గురు ఎమ్మెల్యేలకు అమ్ముడుపోవడం అలవాటుగా మారిందని ఆరోపించారు. 12 మంది ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ నుంచి వివిధ రూపాల్లో లబ్ధి పొందారని పేర్కొన్నారు. వాళ్లంతా ఎలా ఆర్థికంగా లబ్ధి పొందారో అన్ని వివరాలు సీబీఐకి ఇవ్వనున్నట్లు మల్లు రవి స్పష్టం చేశారు.

### ప్రజలను తాగుబోతులుగా

## మారుస్తున్న ప్రభుత్వం

**అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఎందుకు: సునీతారావు**

**హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు):** రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రభుత్వ రాబడి కోసం ప్రజలను తాగుబోతులుగా మారుస్తున్నారని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆరోపించారు. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరిచే ఉంటాయని ప్రభుత్వం చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసిఆర్ పాలనను గాలికి వదిలేశారని మండిపడ్డారు. డిసెంబర్ 31 రాత్రి ఒంటి గంట వరకు మద్యం షాపులు తెరచి ప్రజలను లూటీ చేయాలని చూస్తుందన్నారు. హైకోర్టు రాత్రి 10గంటలకు మద్యం షాపులు మూసేయాలని చెప్పినా చీఫ్ సెక్రటరీ కొత్త జీవో విడుదల చేయడం ఏంటని



ప్రశ్నించారు.ఎమ్మెల్సీ కవిత తండ్రిబాటలో నడుస్తుంది కాబట్టే..లిక్కర్ స్కాంలో ఉన్నారని ఆరోపించారు. తెలంగాణలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సునీతారావు ఆరోపించారు. రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లపై అత్యాచారాలు జరుగుతుంటే అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరిచేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించారు. డ్రగ్స్ ఎక్కడ అమ్ముతున్నారో తమకు సమాచారం ఉందని.. వాటి మీద దాడులు చేసి అడ్డుకుంటామన్నారు. బెల్ట్ షాపులు డిసెంబర్ 31న పూర్తిగా మూసేయాలనీ డిమాండ్ చేశారు.గాంధీభవన్ నుంచి సీఎం క్యాంప్ ఆఫీసు ముట్టడికి బయల్దేరిన నేతలను పోలీసులు అడ్డుకున్నారు.రాష్ట్రానికి 45 వేల కోట్లు ఆదాయం వస్తుంది అంటే రాష్ట్రం పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు.







### అంగరంగ వైభవంగా ముగిసిన

# భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం

**అంబర్‌పేట డిసెంబర్ 30 (ప్రజా మంటలు):** గత ఏడు రోజులుగా అంబర్ పేట మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో జగిత్యాల వాస్తవ్యులు నంబి వేణుగోపాలాచార్య చే 49వ శ్రీమత్ భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం కొనసాగుతుండగా శుక్రవారం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రుక్మిణి కళ్యాణం సుదర్శన హోమము, లక్ష్మీనరసింహ హోమము, మరియు భాగవత హోమం, మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం కొనసాగబడి పూర్ణాహుతి కార్యక్రమం తో పరిసమాప్తమైంది. భక్తులు విశేష సంఖ్య లో పాల్గొని కళ్యాణ వేడుకలను తిలకించి నేత్రానంద భరితులయ్యారు. విచ్చేసిన భక్తులకు కళ్యాణ అక్షింతలు అన్నప్రసాదం తీర్థప్రసాదాలతో పాటు ఆశీస్సులు అందజేశారు. కళ్యాణ వేడుకల్లో బోనగిరి సురేందర్ దంపతులు, కొలిపాక రవీందర్ దంపతులు, ఇరుకుల్ల నాగభూషణం దంపతులు, పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. వైదిక క్రతువులను నమిలికొండ రమణాచార్యులు, కాకినాడ కమలాకర్ కార్యక్రమ సమన్వయకర్త సిరిసిల్ల రామ శర్మ తో పాటు లక్ష్మణ ప్రసాద్ శర్మ,శ్రీనాథ్ జోషి,రామజ్జుల విజయ్ కుమార్, శ్రవణ్ ,సిరిసిల్ల. విశ్వేశ్వర్ శర్మ తదితరులు నిర్వహించారు. ఆధ్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు మధు బాపు శాస్త్రి, రేవతి నిర్వహించగా భక్తి గీతాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు దోర్భల కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి రామశర్మ, కోశాధికారి ఎలమంచిలి రామకృష్ణ శర్మ, కన్వీనర్ లక్ష్మణ ప్రసాద్ శర్మ, నెమ్మాని కృష్ణమూర్తి శర్మ, దామెర సత్యనారాయణ, శర్మ,మహాదేవ శర్మ, విఠల మురళీధర్ శర్మ,ఎలమంచిలి చంద్రశేఖర్ శర్మ, భాస్కరభట్ల రామశర్మ, సి. శర్మ బ్రాహ్మణ ప్రతినిధులు భాగవతోత్తములు పాల్గొన్నారు.









## సునీల్ కనుగోలు పిటిషన్‌పై విచారణ

### 2కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,డిసెంబర్30:** కాంగ్రెస్ వార్ రూం కేసులో సునీల్ కనుగోలు దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు ఇచ్చిన 41 ఏ సీఆర్‌పీసీ సెక్షన్ కింద ఇచ్చిన నోటీసుపై స్టే ఇవ్వాలని కోరతూ సునీల్ కనుగోలు గురువారం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరు వర్గాల వాదనలను విన్న హైకోర్టు..తీర్పును జనవరి 2కు వాయిదా వేసింది. సునీల్ కనుగోలు పిటిషన్ పై హైకోర్టులో వాదనలు జరిగాయి. కాంగ్రెస్ వార్ రూమ్ తో తనకు సంబంధం లేదని సునీల్ కనుగోలు తరపు న్యాయవాది వాదించారు. ఈ కారణంగా ఎఫ్ఐఆర్‌లో తన పేరును తొల గించాలని కోరారు. వీడియో స్పూఫ్‌లకు సునీల్ కనుగోలుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. సీసీఎస్ పోలీసులు ఇచ్చిన నోటీసులపై స్టే ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ వార్ రూమ్ కేసులో సునీల్ కనుగోలు ఏ1గా ఉన్నాడని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు వివరించారు. అయితే ఇరు వర్గాల వాదనలను విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం నాడు తీర్పును వెల్లడిస్తామని పేర్కొంది. హైదరా బాద్ మాదాపూర్ లోని సునీల్ కనుగోలు కార్యాలయంపై సీసీఎస్ పోలీసులు సోదాలు చేశారు. సీఎం కేసీఆర్‌తో పాటు మహిళలపై అనుచితంగా పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదులు అందడంతో కేసులు నమోదు చేసినట్టుగా సీసీఎస్ పోలీసులు తెలిపారు. అయితే ఈ పోస్టులు ఎక్కడి నుండి పెడుతున్నారనే విషయమై దర్యాప్తు నిర్వహించగా మాదాపూర్‌లో కార్యాలయం ఉందని గుర్తించినట్టుగా పోలీసులు చెప్పారు. ఈ విషయమై అందిన ఫిర్యాదుల మేరకు ఐదు కేసులు నమోదు చేసినట్టుగా పోలీసులు వెల్లడించారు.

## ప్రధాని మోడీ తల్లి హీరాబెన్ మృతికి సంతాపం

### సంతాపం తెలిపిన ప్రపంచదేశాల నేతలు

**న్యూఢిల్లీ,డిసెంబర్30(ప్రజామంటలు):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ మృతి పట్ల ప్రపంచ నేతలు సంతాపం ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున అహ్మదాబాద్ ఆసుపత్రిలో ప్రధాని మోడీ తల్లి మరణించిన సంగతి తెలిసిందే. జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా ప్రధాని మోడీకి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలంటూ ట్వీట్ చేశారు. నేపాల్ ప్రధాని ప్రచండ కూడా ప్రధాని తల్లి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. తల్లి హీరాబెన్ మోడీ మరణ వార్త విని చాలా బాధపడ్డానంటూ ట్విట్టర్‌లో వెల్లడించారు. ప్రధాని మోడీ, ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఆమె ఆత్మకు శాంతికలగాలను ప్రార్థిస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మృతి పట్ల పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ సంతాపం తెలిపారు. తల్లిని కోల్పోవడం కంటే పెద్ద నష్టమేమీ లేదు. ఆయనకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తల్లి మృతి పట్ల శ్రీలంక మాజీ ప్రధాని మహింద రాజపక్సే సంతాపం తెలిపారు. హీరాబెన్ మోడీ మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ప్రియమైన తల్లిని కోల్పోయినందుకు ప్రధాని మోడీకి నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ దు:ఖ సమయంలో మా ఆలోచనలు, ప్రార్థనలు ప్రధానమంత్రి, ఆయన కుటుంబ సభ్యులతో ఉన్నాయి.' అని పేర్కొన్నారు. ప్రధాని మోడీజి, ఆయన కుటుంబసభ్యులకు ఆయన మాతృమూర్తి హీరాబెన్ మృతి పట్ల నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. అని నేపాల్ మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేబా ట్వీట్ చేశారు.

## దుబ్బాకలో సముద్రాన్ని సృష్టించిన కెసిఆర్

**చుక్కనీరు లేని చోటల అద్భుతం చేశారు**

**తెలంగాణ వల్లనే ఇలా సాధ్యమయ్యింది**

**దుబ్బాక ప్రజలు ఏది మంచిదో ఆలోచించాలి**

**మార్కెట్ కమిటీ పాలకమండలి సమావేశంలో నిరంజన్ రెడ్డి**

**సిద్దిపేట,డిసెంబర్30(ప్రజామంటలు):** చుక్క నీళ్లు దొరకని దుబ్బాక ప్రాంతంలో సీఎం కేసీఆర్ సముద్రాన్ని సృష్టించారు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో ఒకప్పుడు నీళ్లు దొరకని పరిస్థితి.. ఇప్పుడు ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. దుబ్బాక పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దుబ్బాకలో గతంలో జరిగిన పొరపాటు మళ్ళీ జరగకుండా ఇక్కడి ప్రజలు చూడాలి అని కోరారు. నిన్న ఓ బీజేపీ నాయకుడు మాట్లాడుతూ, తెలంగాణలో 90 స్థానాలు గెలుస్తామని అన్నాడు. మొదటగా 90 మంది అభ్యర్థులను పెట్టుకోవాలని సూచించారు. 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉండి ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టారా అని నిలదీశారు. మీరు ప్రాజెక్టులు కట్టరు, మేము కడితే అడ్డుపడు తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికష్టాలు వచ్చిన రైతు బంధు ఆపలేదు అని స్పష్టం చేశారు. 10వ విడతలో ఇప్పటికే 42 లక్షల ఎకరాలకు రైతుబంధు వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్‌కు మనందరం అండగా నిలవాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. 20 ఏండ్ల క్రితం తెలంగాణ ఉద్యమం రాకముందు సిద్ధిపేట, దుబ్బాక ప్రాంతాల్లో చుక్కనీరు కూడా దొరికేది కాదని గుర్తుచేశారు. ఒకప్పుడు మంచినీళ్లు కూడా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. 14 ఏళ్ల పోరాటంలో తెలంగాణ సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు



కట్టి.. ఇంటింటికి నీటిని అందిస్తున్నారని అన్నారు. కోటి 50 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇస్తున్నామన్నారు. ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంఘం నిధులు ఇవ్వాల్సిందే

**లేకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తాం**

**పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రెసిడెంట్ హెచ్చరిక**

హైదరాబాద్,డిసెంబర్30: వారంలోగా ఆర్థిక సంఘం నిధులు ఇవ్వ కుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి.. ప్రగతి భవన్ తలుపులు బద్దలు కొడతామని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంఘం నిధులను వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీకు 6 నెలల గడువు ఉంటే.. సర్పంచ్ లకు ఏడాది పాటు గడువు ఉందని ఆయన అన్నారు. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేస్తూ.. కేంద్రం నిధులు ఇస్తలేదని విమర్శలు చేస్తున్నారని సత్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. ఊర్లలో మొక్కలు చనిపోతే కలెక్టర్లు, సర్పంచ్‌లను సస్పెండ్ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ నిధులను ప్రభుత్వం దొంగతనం చేసిందన్నారు. కేంద్రం నుంచి నిధులు రాగానే.. దారి మళ్లించాలని అధికారులను ప్రభుత్వమే ఆదేశించిందన్నారు. సీఎం కేసీఆర్ కొత్త పీఆర్ యాక్ట్ తీసుకొచ్చి.. స్టాంప్ డ్యూటీ, మైనింగ్ ఫీజులను ప్రభుత్వం తీసుకుంటుందని సత్యనారాయణరెడ్డి విమర్శించారు. ఫిర్యాదులు రావడంతో గ్రామ పంచాయతీ పేరుతో బ్యాంక్ అకౌంట్?లు ఓపెన్ చేయించిందని ఆరోపించారు. మరోవైపు.. పీఆర్ చట్టాన్ని చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ప్రధాన కార్యదర్శి సిద్దార్థ అన్నారు. అప్పులు చేసి పనులు చేయిస్తున్నామన్నారు. కట్ చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని.. మిగతా నిధులు విడుదల చేయాలని సిద్దార్థ డిమాండ్ చేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చండి

**గిరిజన సంఘాల ప్రగతిభవన్ ముట్టడి యత్నం**

**హైదరాబాద్,డిసెంబర్30:** సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలంటూ ప్రగతి భవన్ ముట్టడికి గిరిజన సంఘాల నేతలు ప్రయత్నించారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ఆ రోజున సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు.దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటికే మోహరించిన పోలీసులు వారిని అడ్డుకొనేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. కొంతమంది క్యాంపు కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని నిలువరించి.. పోలీసు వ్యాన్ లలో ఎక్కించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అదుపులోకి తీసుకున్న గిరిజన సంఘాల నేతలను పీఎస్ లకు తరలించారు.

## బిజెపిలో ఉన్నందుకు కళ్యాణలక్ష్మి చెక్కు ఆపేశా

### మంత్రుల సమక్షంలోనే బాజిరెడ్డి వ్యాఖ్యలు

**సిద్దిపేట,డిసెంబర్30(ప్రజామంటలు):** మంత్రుల సమక్షంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ వ్యక్తి బిఆర్ఎస్ కాకుండా బిజెపిలో ఉండి పథకాలు తీసుకున్నందుకు చివాట్లు పెట్టానని ప్రకటించారు. దుబ్బాకలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ..నిన్న నిజామాబాద్ లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో బీజేపీకి చెందిన వ్యక్తి చెక్కును ఆపేశానన్నారు. ఆ వ్యక్తి తన దగ్గరికి వచ్చి చెక్ రాలేదని అడిగాడని.. ఇంట్లో రెండు ఫించన్లు ఇస్తున్నా కళ్యాణలక్ష్మి చెక్కు ఎందుకు అన్నానని చెప్పాడు. ఇంకా బీజేపీలో ఎందుకు ఉన్నావంటూ అడిగానన్నారు బాజిరెడ్డి. గవర్నమెంట్ పథకాలు తీసుకుంటూ బీజేపీలో ఉండటం ఏంటని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలను ఎవరు కూడా అడ్డుకోలేదు.

## విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి: ప్రభాకర్ రావు

హైదరాబాద్,డిసెంబర్30(ప్రజామంటలు): విద్యుత్ వినయోగం పెరిగిన దృష్ట్యా పొదుపుగా వాడుకోవాలని ట్రాన్స్ కో, జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు సూచించారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నా భారీగా వినియోగం పెరిగిందని తేలింది.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అనధికారికంగా వ్యవసాయ విద్యుత్ కోతలు అమలు చేస్తోంది. దాంట్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రెండు దఫాలుగా వ్యవసాయ విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతులు కూడా 8 లేదా 9 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పాల్గొన్న మల్లాపూర్ ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, లయన్స్ క్లబ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, నాయకులు

## అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

**మల్లాపూర్ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ నిధులతో మల్లాపూర్ జిల్లా పరిషత్ స్కూల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన









మరియు కెసిఆర్ క్రికెట్ కప్ %ం% కేవిఎస్ఆర్ గ్రౌండ్ ను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, ఎంపిటిసిలు రాజేష్, సత్తమ్మ, అధికారులు, నాయకులు, యువకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్‌పై ఎక్కి
## ఆశ్రమ పాఠశాలల కార్మికుల నిరసన

**మహాదేవపూర్ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టల్



వంట కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, 64 దినములుగా రిలే దీక్షలు చేస్తున్నప్రభుత్వం పట్టించుకోవడం లేదని కార్మికులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వంట వండకుండా విధులను పరిష్కరించి దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ నలుగురు వంట కార్మికులు మధ్యాహ్నం 12 గంటల సమయంలో భుక్యే శ్రీను నాయక్, లక్ష్మీనారాయణ , శ్యామల భాయ్, భాగ్య ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు ఈ సమాచారం తెలుసుకున్నటువంటి స్థానిక ఎస్సై రాజకుమార్ తాసిల్దార్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని వాళ్లకు నచ్చజెప్పి కిందకు దింపే ప్రయత్నం చేశారు. తాసిల్దార్ శ్రీనివాస్ వారి డిమాండ్లను కమీషనర్, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇవ్వడంతో కిందకు దిగారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి హుండీ ఆదాయం

**జగిత్యాల డిసెంబర్ 30 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా శ్రీ కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 62.87,525. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిఘా నీడలో హుండీ లెక్కింపు జరిగింది. స్వామి వారికి వచ్చిన ఆదాయం కేవలం 42 రోజుల ఆదాయం మాత్రమే. ఈ లెక్కన దాదాపు రోజుకు 1,



49 లక్షలు భక్తులు హుండీలో వేసి మొక్కులు చెల్లించుకున్నారని అంచనా. మిశ్రమ బంగారం, 000-028-000 గ్రాములు, మిశ్రమ వెండి 003-050-000. గ్రాములు విదేశీ కరెన్సీ నోట్లు 26. వచ్చినట్లు అధికారులు వివరించారు. ఈ హుండీల లెక్కింపులో ఆలయ పాలకవర్గ చైర్మన్ టీ మారుతి స్వామి, ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను సురేందర్, ఆలయ కార్యనిర్వాహనాధికారి టి. వెంకటేష్, సహాయ కమీషనర్ కరీంనగర్, ఏ. చంద్రశేఖర్, డీ. సునీల్ కుమార్, సూపరింటెండెంట్, టెంపుల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, సంపత్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# మర్రి ఆఫీస్‌లో బీజేపీ పరివార్ సందడి

**మర్రితో సనత్ నగర్ సీనియర్ నేతల భేటి**

**కలిసి పోరాడితే విజయం మనదేనని ధీమా**

**నిత్యం ప్రజల్లో మమేకమై ఉండాలని నిర్ణయం**

**సికింద్రాబాద్ డిసెంబర్ 30 (ప్రజామంటలు ):** మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి బేగంపేట కార్యాలయంలో సనత్ నగర్ సెగ్మెంట్ బీజేపీ పరివార్ శ్రేణులు సందడి చేశారు. ఇటీవల కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పి, భారతీయ జనతా పార్టీలో చేరిన మర్రి శశిధర్ రెడ్డికి మద్దతుగా సీనియర్



బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బేగంపేట లోని మర్రి కార్యాలయానికి చేరుకొని, ఆయన్ని కలుసుకొన్నారు. పరివార్ సభ్యుల రాకతో పార్టీ కార్యాలయం కొత్త శోభను సంతరించుకొంది. వచ్చే ఎన్నికల్లో సనత్ నగర్ సెగ్మెంట్ తో పాటు సిటీలోని అన్ని స్థానాలు బీజేపీ సొంతం కావడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని, అందుకు తామంతా మీ వెంట ఉంటామని, మీ రాజకీయ అనుభవం, చరిష్మా బీజేపీకి అదనపు హంగులు కావాలని వారు మర్రి శశిధర్ రెడ్డితో తమ మనసులోని అభిప్రాయాలను పంచుకున్నారు. మర్రి లాంటి గొప్ప రాజకీయ అనుభవం, అన్ని రంగాలు, అంశాలపై మంచి పట్టు కలిగిన నేత, నీతి నిజాయితీకి మారుపేరు కలిగిన నాయకుడు అయిన మర్రి శశిధర్ రెడ్డి గారు బీజేపీ లోకి రావడం శుభపరిణామమని, ఆయన రాకతో తమకు మరింత శక్తి వచ్చిందని పలువురు చెబుతూ, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజు, రోజుకి పెరుగుతున్న వ్యతిరేకతను మనం అనుకూలంగా మార్చుకోవాలని పలువురు సీనియర్ నేతలు ఈ సమావేశంలో సూచించారు. ఐక్యంగా ఉండి, ప్రజల్లో గడప, గడప కు వెళ్ళి ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, టీఆర్ఎస్ నేతల అవినీతి గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసినట్లయితే ఎన్నికల్లో విజయం సాధించడం సులువవుతుందని ఈసందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు. కేవలం మీటింగ్ రూమ్లకే పరిమితం కాకుండా నిత్యం ప్రజల్లో తిరిగి, వారి సమస్యల పరిష్కారంలో మన వంతు కృషి చేస్తే ఎన్నికల వరకు పరిస్థితి అంతా మన వైపే ఉంటుందని పలువురు సూచించారు. ఈసందర్భంగా మర్రి శశిధర్ రెడ్డితో భేటి అయిన సందర్భంగా సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం పరిచయం చేసుకున్నారు. ఎలాంటి భేదాభిప్రాయాలకు చోటు ఇవ్వకుండా, పటిష్టంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తే వచ్చే ఎన్నికల్లో తెరాస నాయకులకు చావు దెబ్బ తప్పదని మర్రి శశిధర్ రెడ్డి ఈసందర్భంగా పేర్కొన్నారు. త్వరలోనే సిటీ అంతా ముఖ్యంగా సనత్ నగర్ సెగ్మెంట్ లో ప్రతి బస్తీకి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని, అవసరమైతే అప్పటికప్పుడే సంబందిత అధికారులకు ఫోన్లు చేసి, పరిష్కారించే విధంగా కార్యచరణ సిద్దం చేయనున్నట్లు మర్రి శశిధర్ రెడ్డి ప్రకటించారు. కార్యకర్తలకు , నాయకులకు కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా నిత్యం టచ్ లో ఉండాలని, కనీసం ఫోన్, వాట్సాప్ లోను పరస్పరం సమాచారాన్ని తెలియచేసుకోవాలని ఈసందర్భంగా సమావేశంలో మూకుమ్మడిగా నిర్ణయించారు. ఈ ఆత్మీయ భేటిలో సీనియర్ బీజేపీ పరివార్ నాయకులు జై హింద్ గౌడ్, ఆకూరి శ్రీనివాసరావు, రాజు గౌడ్, బంటి, పొల్లిమేర సంతోష్, ఉమా, సుధాకర్, మిథుల్ రాజ్, వారణాసి కార్తీక్, సరితా గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రశాంత్, కె.లక్ష్మన్, నందు, సందీప్ వర్మ, సురేశ్ రావల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలు పరిష్కరించండి

**జనగామ మున్సిపల్ కౌన్సిల్ కౌన్సిలర్లు**

**జనగామ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ సర్వసభ సమావేశం చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ.... జనగామ పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీ జిల్లా మంత్రి నుండి నిధులు సేకరించుకోవాలని, వార్డుల్లో అభివృద్ధి జరగక ఇబ్బంది పడుతున్నామని, రెడ్డి స్ట్రీట్ లో 3 కరెంటు పోల్స్ సెట్ బ్యాక్ చేయాలని గతంలో చాలా సార్లు చెప్పిన ఇప్పటివరకు పని జరగలేదని, ఆడిట్ వెంటనే చేపట్టాలని, ఇప్పటికే చాలా ఆలస్యమైందని, ప్రతినెల బ్యాలెన్స్ పూర్తి స్థాయిలో వివరాలతో ఇవ్వాలని ప్రతినెల వివిధ ప్రభుత్వ కార్యాలయాల సంబంధించిన అధికారులు కౌన్సిల్ సమావేశంలో పాల్గొనున్నట్టు చూడాలని, వార్డులో చిన్న పనులు కూడా కావడంలేదని హరిశ్చంద్ర గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. 2వార్డు కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ.... చౌరస్తాలో సిగ్నల్ సిస్టం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కౌన్సిలర్ సుధా మాట్లాడుతూ.... సానిటరీ సిబ్బంది వార్డులో పనిచేయడం లేదని, కలెక్టర్ ఆఫీస్ లోనే పని చేస్తున్నారని, అలా కాకుండా చూడాలని కోరారు. కౌన్సిలర్ ఊడుగుల శ్రీలత మాట్లాడుతూ.... వార్డులో ఇప్పటికే వార్డులో అభివృద్ధి పనులు జరగడం లేదని, దానికి తోడు చెత్త వేయడానికి కూడా 50 రూపాయలు అనడం సమంజసం కాదని, వార్డులో ప్రైవేటు చెత్త బండి కాకుండా మున్సిపల్ చెత్త బండి పంపాలని కోరారు. కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ.... ఎటువంటి పనులు కావడం లేదని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు. కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ.... పట్టణ ప్రగతిలో చెప్పిన పనులు ఇప్పటివరకు కూడా జరగడంలేదని లేబర్ ను నాకు తెలియకుండా మార్చారని, వెంటనే లేబర్ ను ఏర్పాటు చేయాలని, వార్డులో శానిటేషన్ చాలా ఇబ్బందిగా ఉందని, ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 28వ వార్డు కౌన్సిలర్ ఎండి సమాద్ మాట్లాడుతూ.... గత రెండు మీటింగ్ లలో అమ్మ బావి దగ్గర వైన్స్ వలన రోడ్డు మీదికి వచ్చి తాగుతున్నారన్న దీనివలన వార్డులో వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుందని, గతంలోనే రెండు సార్లు చెప్పిన లిఖిత పూర్వకంగా రాసిచ్చిన కూడా ఇంతవరకు పరిష్కారం కాలేదని వెంటనే పరిష్కరించాలని కోరారు. కౌన్సిలర్ బోట్ల



శ్రీనివాస్ మాట్లాడుతూ గుండ్ల గడ్డలో కల స్మశాన వాటికను తరలించవద్దని, దీనివల్ల దాదాపు 8 వార్డుల ప్రజలకు ఇబ్బంది అవుతుందని మరి అదే విధంగా రెండో వార్డులో స్మశాన వాటిక కేటాయించిన నిధులను వేరే వాటికి మళ్ళించొద్దని కోరారు. కౌన్సిలర్ గంగరబోయిన మల్లేష్ మాట్లాడుతూ.... గతంలో వార్డు అభివృద్ధి విషయంలో ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కౌన్సిలర్ రామచంద్రర్ మాట్లాడుతూ పట్టణంలోని మటన్ చికెన్ షాపులలో బిర్యాని సెంటర్లలో రెస్టారెంట్లో నీట్నెస్ మైంటైన్ చేయడం లేదని, కుళ్ళిపోయిన మాంసాన్ని అమ్ముతున్నారని, పెద్ద పేరున్న బిర్యాని సెంటర్లలో కిచెన్ లలో శుద్ధిగా ఉండడం లేదని, ఫుడ్ ఇన్స్పెక్టర్ తో తనిఖీ చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి విషయంలో అడ్డుపడుతున్న పాండును వేదిక మీద కూసోని సమాధానం చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ.... వెలగడం లేదని చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు.

# కొడుకు ప్రధానైనా
# సాధారణ జీవితం గడిపిన మాతృమూర్తి

**నిరాండబరతకు నిదర్శనమైన హీరాబెన్**

**నివాళులు అర్పించిన బీజేపీ నేతలు**

**సికింద్రాబాద్ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తి హీరాబెన్ (100) శుక్రవారం దివంగతులు కాగా, సికింద్రాబాద్ లో పలువురు బీజేపీ నాయకులు ఆమెకు నివాళులు అర్పించారు. దేశానికి తన కొడుకు ప్రధాన మంత్రి అయినప్పటికీ హీరాబెన్ ఎన్నడు కూడ ఆడంబరాలకు పోకుండా, తమ పాత ఇంట్లోనే నివాసం ఉంటూ సాధారణ జీవితం గడపడం చాలా గొప్ప విషయమన్నారు. నిరాండబరతకు నిదర్శనమైన హీరాబెన్, ప్రధాని మోడీ ల జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీజేపీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. 400 ఏండ్ల క్రితం ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జిజాబాయిని చూడలేని మనం అదే కోవకు చెందిన హీరాబెన్, నరేంద్ర మోడీలను చూశామని అన్నారు. దేశానికి యుగపురుషుడు మోడీని అందించిన గొప్ప తల్లి హీరాబెన్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.





## అయ్యప్ప స్వామి జీవిత చరిత్రపై అనుచిత వ్యాఖ్యలు
## చేసిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్ 30 డిసెంబర్ (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నేను నాస్తికుడు అంటూ



ప్రచారం చేసుకుంటూ కొన్ని రోజుల క్రితం నారాయణపేట జిల్లా కొస్గి లో నిర్వహించిన ఒక సభలో భైరి నరేష్ అనే వ్యక్తి హిందూ దేవి దేవతలను కించపరిచే విధంగా, శ్రీ అయ్యప్ప స్వామి జననం పట్ల, అయ్యప్ప స్వామి మాలధారణ చేసే వారి పట్ల ఒళ్ళు కొవ్వెక్కి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఈరోజు అయ్యప్ప స్వాములతో కలిసి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు శివరాం కూతాటి విజయ భాస్కర్ కర్ణకంటి నరేష్, నోముల రాజిరెడ్డి, ప్రవీణ్, వినయ్, మరియు తోట సమ్మన్న, కందుకూరి సతీష్, అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భైరి నరేష్‌పై అయ్యప్ప స్వామి దేవాలయం తరపున
## జనగామ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు

**జనగామ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** అయ్యప్ప స్వామి జన్మ రహస్యాన్ని వెక్కిలి చేష్టలతో అసభ్యకరమైన పదజాలాలతో వివరిస్తు నాస్తికున్ని అని



చెప్పుకుంటూ తిరుగుతున్న భైరి నరేష్ పై జనగామ అయ్యప్ప స్వామి దేవాలయం తరపున జనగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ అయ్యప్ప స్వామి దేవాలయం తరపున చైర్మన్ రామిని శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వరచార్యులు, బిజ్జాల నవీన్ కుమార్ గుప్తా, పజారి లక్ష్మీనర్సయ్య, కొత్తపల్లి బాలు, వీఆర్వో రాజయ్య తడకమళ్ళ నరసింహారావు, హిందు వాహిని రాజు, మామిడాల రాజు, కారంపూడి సతీష్, రంగ నరసింహారావు, సమస్త అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వాముల హిందూ వాహిని మిత్రులు పాల్గొన్నారు.

## జనగామ ఆసుపత్రిలో
## రికార్డు స్థాయి డెలివరీలు

**జనగామ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఈ సంవత్సరంలో అత్యధికముగా డెలివరీలను చేసి రికార్డ్ సృష్టించారు.



రికార్డుస్థాయి 4626 డెలివరీలు చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, కృషితో నెలసరి సమీక్షలు చేస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సిబ్బందికి, డాక్టర్స్, నర్సెస్‌లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అభినందనలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో
## భైరి నరేష్‌పై ఫిర్యాదు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 30 (ప్రజామంటలు):** అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని భైరి నరేష్ అనే వ్యక్తి హిందూ దేవి,




దేవతలను కించపరిచే విధంగా, శ్రీ అయ్యప్ప స్వామి జననం పట్ల, అయ్యప్ప స్వామి మాలధారణ చేసే వారి పట్ల ఒళ్ళు కొవ్వెక్కి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ లో ఎస్. ఐ. ఉమాసాగర్ కు ఫిర్యాదు చేసిన వాల్ గోట్ నరేష్, వేణుగోపాల్, బద్దం రాజారెడ్డి, పిల్లి రమేష్, చిన్న రాజన్న, కల్లెడ గంగాధర్, నాచుపల్లి రాజ్ కుమార్, లక్ష్మణ్, కుంట రాజేందర్, శ్రీనివాస్, దిశెట్టి రాజేందర్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాము

**సైదాపూర్ డిసెంబర్ 30(ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటులో భాగంగా గుండ్లపల్లిని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడమే కాకుండా ఇటీవల గుండ్లపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20లక్షల నిధులు



మంజూరు చేయడంపై. అలాగే అమ్మను గుర్తి నుండి గుండ్ల పల్లెకు వెళ్లే రహదారి పనులను త్వరితగతిన చేపట్టాలని, గుండ్లపల్లి వార్డు మెంబర్ బి.ఆర్.ఎస్. నాయకులు లంకదాసరి కళ్యాణ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కు గుండ్లపల్లి గ్రామస్తులు బి.ఆర్.ఎస్. కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మతోన్మాద బిజెపికి అడ్డుకట్ట వేసేలా ప్రజల చైతన్యం

### సమస్యల రాజీలేని పోరాటం చేస్తాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,డిసెంబర్30(ప్రజామంటలు):** ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం కొనసాగుతుందని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎపిలో జగన్ పాలనపైనా, కేంద్రంలోని బిజెపి పాలనపైనా ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. మతోన్మాదానికి, బడా కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ విశాల ప్రజా పోరాటాలను నిర్మిండంలో ముందుంటామని అన్నారు. ప్రజాపోరాటాల్లో మడమ తిప్పేది లేదని అన్నారు. ప్రాథమికశాఖ నుంచి రాష్ట్ర స్థాయి నాయకత్వం వరకూ పటిష్ట నిర్మాణంతో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా మతతత్వ బిజెపి ప్రజల్లో చీలికలు తీసుకొచ్చేందుకు



పనిచేస్తోందని, రాష్ట్రంలోనూ చాపకింద నీరులా వివిధ రూపాల్లో దాని కార్యాకలాపాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. బిజెపి ప్రమాదాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతామని అన్నారు. ఇటు వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను, అటు బిజెపి మతోన్మాద విధానాలను తిప్పికొట్టేలా ఇక ముందు కూడా ఉద్యమించడం తమముందున్న లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపి రెండూ కూడా ఎన్‌డిఎలో లేకున్నా బిజెపికి వంత పాడుతున్నాయని అన్నారు. జనసేన కూడా బిజెపి పంచన చేరిందనీ, రాష్ట్ర ప్రయోజనాలకు ప్రమాదకరమైన బిజెపిని ఒంటరిపాటు చేసే దిశగా ఈ పార్టీలపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రజల్లో అనేక భ్రమలు కల్పించిందనీ, ఇప్పుడు ఆ భ్రమలన్నీ తొలగిపోతున్నాయని తెలిపారు. వైసిపి కూడా బిజెపి పట్ల మెతక వైఖరి అవలంబిస్తోందని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. మతోన్మాద చర్యలను, నయా ఉదారవాద, ఆర్థిక సరళీకరణ విధానాలపై ఇక ముందు కూడా పోరాటాలు కొనసాగుతాయన్నారు. రాజధానిగా అమరావతి ఉండాలని, రాజధాని ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలని తొలి నుంచి పోరాడుతున్నది కూడా సిపిఎం ఒక్కటేనని ఆయన తెలిపారు. రాజధాని ప్రాంత ప్రజల పక్షాన సూత్రబద్ధ పోరాటం చేస్తున్నది కూడా సిపిఎం మాత్రమేనని ఉద్ఘాటించారు. విద్యారంగంలో తీసుకొచ్చిన వినాశకర విధానాలను ఉపసంహరించుకోవాలని పోరాటాలు సాగించామనీ, అలాగే మున్సిపల్ కార్మికుల సమస్యలపైనా పోరు సాగించామని చెప్పారు.

## ఖాజాలో ఆంధ్రప్రదేశ్ జ్యుడిషియల్ అకాడమీ

### ప్రారంభించిన సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్

### న్యాయవ్యవస్థలో సాంకేతిక పెరిగిందని వెల్లడి

**విజయవాడ,డిసెంబర్30(ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు. మంగళగిరి మండలం ఖాజాలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం సిజెఐ మీడియాతో మాట్లాడుతూ ... న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానం వాడకం పెరిగిందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునేలా డిజిటలైజేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. సాంకేతికతకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని సిజెఐ చంద్రచూడ్ తెలిపారు. న్యాయాధికారుల శిక్షణ కోసం జ్యుడీషియల్ అకాడమిని ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులు నిత్య విద్యార్థులుగా ఉంటూ నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని సీజేఐ చంద్రచూడ్ అన్నారు. న్యాయవ్యవస్థలో సాంకేతికత పెరిగిందని.. అందుకే డిజిటలైజేషన్‌కు శ్రీకారం చుట్టాం అన్నారు. సాంకేతికతకు అనుగుణంగా మార్పులు జరగాలని.. కేసుల సత్వర పరిష్కారానికి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. కోర్టులు వివాదాల పరిష్కారంతో పాటూ న్యాయాన్ని నిలబెట్టేలా చూడాలని.. కేసుల పరిష్కారంలో జాప్యాన్ని తగ్గించాలన్నారు. న్యాయవ్యవస్థను పరిరక్షించడానికి అందరి సహకారం అవసరం అన్నారు సీజేఐ. ముఖ్యమైన కేసుల్లో త్వరగా న్యాయం జరిగేలా చూడాలని.. న్యాయవ్యవస్థలో కేసుల సంఖ్య కంటే తీర్పుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. న్యాయవాదులు నల్లకోటు ధరించి తిరగడం చూస్తుంటామని.. అందులోని తెలుపు, నలుపు రంగులను ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణగా పరిగణిస్తారని వ్యాఖ్యానించారు.

### ఎం.పీ. అరవింద్ కు వినతి పత్రం

## సమర్పించిన బి.సి. సంక్షేమ సంఘ నాయకులు

**జగిత్యాల డిసెంబర్ 30 (ప్రజామంటలు):** బిజేపీ నిజామాబాద్ ఎం.పీ., ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు, ధర్మపురి అరవింద్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన బి.సి సంక్షేమ సంఘం నాయకులు. తేది: 30-12-2022 శుక్రవారం బీజేపి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు, ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు, ధర్మపురి అరవింద్ ను జగిత్యాల పర్యటనలో భాగంగా వారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల బోధన రుసుములు వెంటనే విడుదల చేయాలి అని జగిత్యాల జిల్లా బి.సి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ అన్నారు. బి.సి విద్యార్థుల రెండు సంవత్సరముల ఫీజులు మరియు బి.సి విద్యార్థులకు రావలసిన పథకాలకి వెంటనే నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈరోజు బీజేపీ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు, ఇండియా స్పైసెస్ బోర్డు సభ్యులు, ధర్మపురి అరవింద్ ను కలిసిన బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని బి.సి విద్యార్థులు సకాలంలో ఫీజులు స్కాలర్ షిప్ లు అందక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి రావలసిన పెండింగ్ ఫీజులు స్కాలర్ షిప్? లు వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కావున రాష్ట్ర సర్కారు బి.సి. విద్యార్థులకు సకాలంలో పెండింగ్ ఫీజులు మరియు స్కాలర్ షిప్లు వెంటనే విడుదల చేయించాలని బి.సి నాయకులు కోరారు. మరియు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను వెంటనే ఏర్పాటు చేయాలని బి.సి లకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించి ఆదుకోవాలని బి.సి లలో అన్ని రకాల కులవృత్తుల వారికి వెంటనే బి.సి కార్పోరేషన్ రుణాలను మంజూరు చేయించాలని, బి.సి బిల్లును కేంద్రంలో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసినారు. పార్లమెంట్ లో బి.సి. బిల్లు పెట్టి చట్టసభల్లో 50% శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని మరియు చట్టసభల్లో బి.సి లకు అన్ని ఉద్యోగాలల్లో అవకాశం కల్పించాలని మరియు దేశంలోని బిసి కులాలకు జనగణన చేపట్టాలని, మరియు పై విషయాల గురించి దేశంలోని ఏ పార్టీ రాజకీయ నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదు, మాట్లాడటం లేదు. బి.సి. లకు జరుగుతున్న అన్యాయాలపై ఎందుకు నోరు మెదపటం లేదు, ప్రజాస్వామ్యంలో విద్య, ఉద్యోగ, పారిశ్రామిక రంగాల్లో ఎవరి వాటా వారికి ఇవ్వాలని ఎందుకు మాట్లాడటం లేదని, తర్వాత దేశంలోని 58 శాతం బి.సి కులాలకు 70 కోట్ల బి.సి లకు ఎందుకు న్యాయం జరగటం లేదని, మరియు బీసీల సమగ్ర అధ్యయనం తక్షణ అవసరం అని, తెలంగాణ లో 75 శాతం పైగా రిజర్వేషన్లు అవసరం అని, క్రీమీ లేయర్ ఎత్తేయాలని బ్యాక్ లాగ్ పోస్టులు బి.సి. లతో నింపాలని వినతులు గురించి నూతన అధ్యయనంలో



భాగం కావాల్సి ఉంది అని కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జీకూరి శ్రీహరి,బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చిన సి.పి.ఎం. నాయకులు

**సైదాపూర్ డిసెంబర్ 30 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్ మాట్లాడుతూ.... సకల జన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి ఏమనగా ధరణి పోర్టల్ లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి రైతుబంధు అమలు చేయాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మెరుగు గిట్టు బాటు నిర్ణయించాలి. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలి. అన్ని రకాల పంటలకు గ్యారెంటీ మద్దతు ధరలు ప్రకటించాలి. కార్మికుడికి కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలి. జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. షెడ్యూల్ పరిశ్రమల జీవులను, సవరించి గెజిటెడ్ నోటిఫికేషన్ ఇవ్వాలి. ప్రభుత్వాలు ప్రకటించిన నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగం అవకాశాలు కల్పించాలి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగం కోసం ప్రయత్నించాలి. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. సంవత్సరానికి రూ. 200 రోజులు పని దినాలు కల్పించాలి. ఉపాధి హామీ కార్మికులకు రోజు కూలి రూ. 600 ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వర్యం చేసే 333 జీఓ ను రద్దు చేయాలి. మహిళలపై జరుగుతున్న అత్యాలను అత్యాచారాలను లైంగిక వేధింపులను అరికట్టాలి. చట్టసభల్లో అమలు మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే చట్టం చేసి అమలు చేయాలి. పంటలపై కోతుల దాడి మూలంగా అన్నదాతలు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోతున్నారు.



గ్రామాల్లో పట్టణాల్లో ఇళ్లల్లోకి చొరబడి కరుస్తున్న కరుస్తూ ఇంట్లో సామాగ్రి చిందర వందర చేస్తూ నానా బీభత్సవం చేస్తున్న కోతుల బెడద నుండి నివారించాలి. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థలం లేని వారికి 120 గజాల స్థలాన్ని కేటాయించి 5 లక్షల రూపాయలు నిర్మాణం కోసం కేటాయించాలి. అర్హులైన వారికి రేషన్ కార్డ్స్ పెన్షన్ అందించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ మురళి, సందీప్, ఎస్ఎఫ్ఐ నాయకులు సంకేత్, అభిరామ్, సతీష్, సిఐటియు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మూడున్నరేళ్లలో దిగజారిన పాలన

### ఎపిలో అరాచకం సాగుతోంది

### నిరుద్యోగం తాండవిస్తున్నా ఉద్యోగాల కల్పన ఏదీ

### కొత్త యేడాదిలో మరింతగా పోరాటం చేస్తాం

### వైసిపి పాలన తీరుపై మండిపడ్డ అచ్చెన్నాయుడు

**విజయవాడ,డిసెంబర్30(ప్రజామంటలు):** అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రం అధమ స్థానానికి పడిపోయిందని టిడిపి ఆరోపించింది. అయిదేళ్ల చంద్రబాబు చేసిన అభివృద్ధిని అణచి వేసారని టిడిపి అధ్యక్షుడు అచ్చన్నాయుడు అన్నారు. చంద్రబాబు పాలన అద్వితీయం కాగా జగన్ పరిపాలన అధ్వాన్నమని చెప్పి తీరాలన్నారు. కొత్త సంవత్సరంలో ఇక తమ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని, జగన్ అవినీతి పాలనను ఎండగడతామని అన్నారు. 2019లో ఒక్క ఛాన్స్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ తన మూడున్నరేళ్ల పాలనలో



నవ్యాంధ్రను అధమ స్థానానికి చేర్చారన్నారు. రాజధాని అన్నది లేకుండా తలలేని మొండెంగా ఎపిని చేర్చారని అన్నారు. అయిదేళ్ల చంద్రబాబు పాలనలో సాధించిన అభివృద్ధికి జాతీయంగాను, అంతర్జాతీయంగా ఎన్నో ప్రశంసలు వచ్చాయని అన్నారు. గూండాలు, రౌడీ షీటర్లు, హంతకులు, వైన్ మాఫియా, మైన్ మాఫియా, శాండ్ మాఫియా అందరు కల కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. అరాచకం ప్రబలిపోతుందని రాజకీయ కక్షసాధింపు చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ఇంతటి దారుణ పాలన ఎక్కడా ఎప్పుడూ కానరాదన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అధఃపాతాళంలోకి నెట్టివేయబడిం దన్నారు. బహుశా దేశంలో మరే రాష్ట్రమూ ఇటువంటి విషమ పరిస్థితిని ఎదుర్కొని ఉండదన్నారు. విడివడ్డ ఎపిని దుర్భర స్థితి నుంచి తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో ఒడ్డుకు చేర్చింది. ఆంధ్రప్రదేశ్‌ని తక్కువ సమయంలో మళ్ళీ ప్రపంచ బ్యాంక్ ర్యాంకింగ్‌లో రెండోస్థానానికి తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే అని వ్యాఖ్యానించారు. రాజధాని అమరావతికి పెట్టుబడులను తీసుకుని వచ్చిన కారణంగా అమరావతి ఓ రూపుకు వచ్చిందన్నారు. చంద్రబాబు పాలనలో సమాజంలోని అన్ని వర్గాలకు సమున్నత జీవన ప్రమాణాలు నెలకొల్పడానికి అవిశ్రాంత కృషి జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులలోనూ అయిదేళ్లలో దేశంలో మరే రాష్ట్రం సాధించ నంత వృద్ధి రేటును ఆంధప్రదేశ్ సాధించడం గర్వకారణం అన్నారు. ఆదాయ వనరులు పెంచి రాష్ట్ర భవిష్యత్ తీర్చిదిద్దడం కోసం గత ప్రభుత్వం చెయ్యని కృషి లేదన్నారు. పేదల అభ్యున్నతికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బలీయమైన ఆర్థిక శక్తిగా మలచడానికి చంద్రబాబు గత అయిదేళ్లు అవిరళ కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే అనుకూలమైన రాష్ట్రంగా నవ్యాంధ్రను మొదటి స్థానంలో నిలిపారు. నూతన పారిశ్రామిక విధానం ప్రకటించడం ద్వారా చంద్రబాబు రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి బాటలు వేశారు. విభజన సమయంలో రాష్ట్రంలో పెద్ద పరిశ్రమలు లేవు. కానీ గత ప్రభుత్వ కృషితోనే అనేక భారీ పరిశ్రమలు రావడానికి బాటలు పడ్డాయి. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నది. అన్నీ కోల్పోయిన రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పెట్టుబడులు ఆకర్షించి లక్షల మందికి ఉపాధి కల్పించి అద్భుతాలు సృష్టించడం నవ్యాంధ్రలోనే సాధ్యమైందని అచ్చెన్నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 70 శాతం పూర్తి చేయగా, మిగిలిన పనులను 2 శాతం కూడా జగన్ ప్రభుత్వం పూర్తి చెయ్యలేదు. మరే ఇతర ప్రాజెక్టునూ పూర్తి చెయ్యలేదు. తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు 10 లక్షల ఇళ్ళు నిర్మించగా, జగన్ ప్రభుత్వం ఒక్క గృహాన్ని కూడా నిర్మించలేదు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు వేసిన పునాదులు అన్నీ కూల్చారని అన్నారు. రాజకీయ కక్ష, అసూయతో ప్రగతి బాట పట్టిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. అభివృద్ధిని నిలిపివేసి ఆర్థిక వ్యవస్థను ఛిన్నా భిన్నం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాళా అంచుకు చేర్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగింది. ఇంత అధ్వాన్న పాలనను అభివృద్ధి అని అభివర్ణించుకోవడం వైసిపికే చెల్లిందన్నారు.

## దశాబ్దాలుగా ఏజెన్సీని నిర్లక్ష్యం చేశారు

### మూడున్నరేళ్లలోనే ఉత్తరాంధ్రకు మెడికల్ కాలేజీలు తెచ్చా

### మెడికల్ కాలేజీ, తాండవ-ఏలేరు లిఫ్ట్‌కు శంకుస్థాపన

### దుష్టచతుష్టయం కుట్రలను ప్రజలు గమనించాలి

### చెడిపోయిన రాజకీయ వ్యవస్థతో మనం యుద్ధం చేస్తున్నా

### నర్సీపట్నం పర్యటనలో సిఎం జగన్ విమర్శలు

**అనకాపల్లి,డిసెంబర్ 30(ప్రజామంటలు):** ఏజెన్సీ ప్రాంతాన్ని దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోలేదని సిఎం జగన్ అన్నారు. చెడిపోయిన రాజకీయ వ్యవస్థతో మనం యుద్ధం చేస్తున్నామని జగన్ పేర్కొన్నారు. దుష్టచతుష్టయం కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. మూడున్నరేళ్లలోనే ఉత్తరాంధ్రకు మెడికల్ కాలేజీలు తెచ్చామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమకు అనుకూలమైన వ్యక్తిని సీఎం చేయడానికే కొందరు కుట్రలు పన్నుతున్నారన్నారు.వైసీపీ పాలనతో వచ్చిన మార్పును ప్రజలు గమనించాలని జగన్ పేర్కొన్నారు.నర్సీపట్నంలో సీఎం జగన్ పర్యటించారు. నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణానికి, తాండవ-ఏలేరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. నర్సీపట్నాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. జనవరి 1 నుంచి రూ.2,750 పెన్షన్ అమలు చేస్తామన్నారు. పేదలకు పెన్షన్లు పెంచుతుంటే కొందరు ఓర్వలేకపోతున్నారన్నారు. పెన్షన్లపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం జగన్ పేర్కొన్నారు. 1000 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి హెలికాప్టర్‌లో సిఎం వైఎస్.జగన్ బలిఘట్టంకు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణెళిష్, ఎమ్మెల్యే ధర్మశ్రీ అవంతి శ్రీనివాస్, కన్నబాబురాజు, అదీప్ రాజ్, భాగ్యలక్ష్మి, పాల్గుణ, సీతం రాజు సుధాకర్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, వంశీ, దాడి వీరభద్రరావు, చింతకాయల జమీల్ లు స్వాగతం పలికారు. బలిఘట్టం నుంచి జోగినాథపాలెం వరకు సిఎం ర్యాలీగా కొనసాగి అనకాపల్లి జిల్లా జోగినాథునిపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణానికి సిఎం శంకుస్థాపన చేశారు. రూ.500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్మించనున్నారు. రూ.470 కోట్లతో నిర్మించే తాండవ-ఏలేరు ఎత్తిపోతల పథకం కాలువల అనుసంధాన ప్రాజెక్ట్ పనులకు సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. రూ.16 కోట్లతో నర్సీపట్నం రహదారి విస్తరణ పనులకు సిఎం జగన్ శంకుస్థాపనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ... ఈ రోజు నర్సీపట్నంలో రూ.986 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశామన్నారు. గత పాలకుల వల్ల నర్సీపట్నంలో ఎలాంటి అభివఅద్ధి జరగలేదన్నారు. గతంలో ఈ ప్రాంతాన్ని పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో నర్సీపట్నం రూపురేఖలు మార్చ బోతున్నామని, వెనకబడిన ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. విద్యాపరంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ రాబోతుందన్నారు. కొత్త మెడికల్ కాలేజ్ కారణంగా 150 మెడికల్ సీట్లు వస్తాయన్నారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీ వస్తుంది అని సిఎం జగన్ తెలిపారు.

## సిఎం జగన్ పర్యటన ..ముందస్తు అరెస్టులు

### అర్ధరాత్రి జనసేన నేత అరెస్ట్

**అనకాపల్లి, డిసెంబర్ 30(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన నేపథ్యంలో ... జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్రను గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో స్వగ్రామం నాతవరం మండలం చెర్లోపాలెంలో అరెస్టు చేశారు. అనంతరం నాతవరం పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ... ముఖ్యమంత్రికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో తమ ఇంటికి వచ్చి తనను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కనీసం ముఖం కూడా కడగనివ్వకుండా స్టేషన్ కు తీసుకువచ్చి నిర్భంధించారన్నారు. ఈ ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడానికి ఆలోచన చేశామని, దీంతో తమను అరెస్టులు చేశారన్నారు. ముఖ్యమంత్రి సభలకు డ్వాక్రా మహిళలను బెదిరింపులకు గురి చేస్తూ తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నర్సీపట్నం దళిత నాయకులు రెల్లి పాపారావు ను హౌస్ అరెస్టు చేశారు. నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు దానిమిరెడ్డి మధు, రావాడ నాయుడు, పైల గోవిందు, తదితరులను టౌన్ పోలీస్ స్టేషన్లో స్టేషన్లో ఉంచారు. నర్సీపట్నం తెలుగుదేశం నాయకులు కొరుప్రోలు అప్పలరాజు ను అరెస్టు చేశారు. సిఐటియు నాయకులు అడిగడ్ల రాజును ఇప్పుడే అరెస్టు చేసి టౌన్ స్టేషన్ కి తీసుకెళ్లారు.

## సెయింట్ లూథెరన్ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో మంత్రి ఆర్.కె.రోజా

**పుత్తూరు టౌన్, డిసెంబర్ 30 (ప్రజామంటలు):** : పుత్తూరు పట్టణం మండి వీధిలోని సెయింట్ జాన్ లూథరన్ చర్చిలో ఆదివారం క్రిస్మస్ వేడుకల్లో మంత్రి రోజా ఆమె సోదరుడు రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సెయింట్ జాన్ లూథెరన్ చర్చ్ చైర్మన్, సభ్యులు మరియు చర్చి ఫాదర్ తదితరులు ఇరువురికి పుష్ప గుచ్ఛాలతో ఘన స్వాగతం



పలికారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి ఆర్.కె.రోజా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా చర్చిల్లో కేకులు కట్ చేసి. క్రైస్తవ సోదరులకు సోదరీలకు శుభాకాంక్షలు తెలియజేసి ఆనందంగా కేకును అందరికీ ఇవ్వడం జరిగింది అనంతరం పేదలకు వస్త్ర దానం చేశారు. చర్చి యొక్క క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏసుక్రీస్తు దేవుని మహిమతో అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను. అన్ని మతాలవారు ఐకమత్యంగా ఉండాలని ఆ దేవుని ఆశీర్వాదంతో చల్లగా ఉండాలని తెలిపారు. అనంతరం చర్చి పాస్టర్ మంత్రి ఆర్ కే రోజా ను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మునిసిపల్ చైర్మన్ ఆనంగి గెడ్డం హరి, వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సంక్రాంతి బరిలో పోట్ల గిత్తలు

### వీరసింహారెడ్డి,వాల్తేరు వీరయ్యలు

సంక్రాంతి ఫెస్టివల్ టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చాలా కీలకంగా కాబోతోంది. ఈ పండుగ సీజన్లో అగ్ర హీరోల సినిమాల ఒకే ప్రొడక్షన్ నుంచి వస్తూ ఉండడం హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వాల్తేరు వీరయ్య సినిమాతో పాటు నందమూరి బాలకృష్ణ వీర సింహారెడ్డి సినిమా కూడా సంక్రాంతికి భారీ స్థాయిలో విడుదల కాబోతోంది. ఒకరోజు తేడాతో రెండు చిత్రాలు వస్తున్నాయి. ఇక దాదాపు బాక్స్ ఆఫీస్ వద్ద ఈ రెండు సినిమాల మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొన్నట్లు అర్థమవుతుంది. అయితే ఎక్కువ స్థాయిలో మాత్రం వీరసింహారెడ్డి కాస్త పై చేయి సాధించే అవకాశం ఉన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం డిమాండ్ మేరకు బాలయ్య సినిమాకు చిరంజీవి సినిమా కంటే ఎక్కువ స్థాయిలో థియేటర్స్ ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఇప్పటివరకు విడుదలైన సాంగ్స్ అయితే సినిమాలపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అసలైన ట్రైలర్స్ విడుదల కావాల్సి ఉంది. వాల్తేరు వీరయ్య దర్శకుడు బాబి అలాగే వీరసింహారెడ్డి దర్శకుడు గోపీచంద్ ఇద్దరు కూడా ట్రైలర్స్ రెడీ చేసి ఉంచారు. ఇక ముందుగా జనవరి 4న మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య ట్రైలర్ విడుదల చేయడానికి డేట్ ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇక జనవరి 6వ తేదీన నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డి ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు సమాచారం.రెండిటి మధ్యలో క్లాష్ రాకుండా నిర్మాతలు జాగ్రత్తలు అయితే బాగానే తీసుకుంటున్నారు. థియేటర్స్ లోకి మాత్రం వీరసింహారెడ్డి ముందుగా జనవరి 12వ తేదీన రాబోతోంది. ఇక వాల్తేరు వీరయ్య సినిమా జనవరి 13వ తారీఖున గ్రాండ్ గా విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. యాదృచ్ఛికంగా ఈ రెండు సినిమాలలో కూడా శృతిహాసన్ మెయిన్ హీరోయిన్ గా కనిపించడం మరొక విశేషం. మరి ఈ రెండు సినిమాలలో బాక్సాఫీస్ వద్ద ఏ సినిమా అత్యధిక స్థాయిలో ఓపెనింగ్స్ అందుకుంటుందో చూడాలి.



## ఇన్‌స్టాలో
# న్యూ ఇయర్ విషెస్ చెప్పిన సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత.. ఇటీవల 'యశోద' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. నవంబర్ 11న విడుదలైన ఈ చిత్రం విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. కాగా, గత కొన్నిరోజులుగా మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూనిటీ డిసీజ్‌తో బాధపడుతున్న సమంత.. యశోద రిలీజ్ తర్వాత సినిమాలకు కాస్త విరామం తీసుకుంది. ఇంట్లోనే చికిత్స తీసుకుంటూ మయోసైటిస్ నుంచి కోలుకుంటోంది. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఆమె సోషల్ మీడియాకు సైతం దూరంగా ఉంటూ వస్తోంది. ప్రస్తుతం కొత్త ఏడాదికి రెండు రోజులు మాత్రమే సమయం ఉడటంతో యాక్టివ్ అయ్యింది. ముందస్తు శుభాకాంక్షలతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులకు పలకరించింది. కొత్త లక్ష్యాలను నిర్ణయించుకుని కొత్త ఏడాదిలో వాటిని సాధించుకునేందుకు కష్టపడాలని అభిమానులకు సూచించింది. 'సులభమైన లక్ష్యాల కోసం నిర్ణయాలు తీసుకోవడానికి ఇదే సరైన సమయం. లక్ష్యాలను నిర్దేశించుకునే సమయంలో సాధ్యాసాధ్యాలను గమనించుకోవాలి. సులభమైన, మీరు చేయగలిగే లక్ష్యాలనే పెట్టుకోవాలి. ఆ దేవుడి ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉంటాయి. అడ్వాన్స్ హ్యాపీ న్యూ ఇయర్ 2023' అంటూ పోస్ట్ చేసింది. దీనికి నవ్వుతున్న ఓ ఫోటోను కూడా జత చేసింది. ప్రస్తుతం సామ్ పోస్ట్ నెట్టింట వైరలవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సామ్ పోస్ట్‌కు రిప్లై ఇస్తున్నారు. కొందరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పగా.. మరికొందరు తన ఆరోగ్యం గురించి ఆరా తీస్తూ కామెంట్లు చేస్తున్నారు. సమంత ప్రస్తుతం 'శాకుంతలం', విజయ్ దేవరకొండ సరసన 'ఖుషీ' అనే ప్రేమకావ్యంలో నటిస్తోంది. వీటితోపాటు పలు బాలీవుడ్ ప్రాజెక్టులకు కూడా సామ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



## మెగాఫోన్ పట్టబోతున్న
# ముద్దుగుమ్మ రాధికా ఆప్టే

బాలీవుడ్ ముద్దుగుమ్మ రాధికా ఆప్టే మెగాఫోన్ పట్టాలని ఇంట్రెస్ట్ ఉన్నట్లు తెలిపింది. బోల్డ్ బ్యూటీగా బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది రాధికా ఆప్టే. ఇటీవలే ఆమె నటించిన మోనికా ఓ మై డార్లింగ్ నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజై ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాధికా ఆప్టే మాట్లాడుతూ దర్శకురాలు కావాలనే మొదటి భావించినట్లు చెప్పుకొచ్చింది. అయితే అనూహ్యంగా నటిని అయ్యానని చెప్పింది. అంతేకాకుండా తాను ఇప్పటికే దర్శకత్వ విభాగంలో శిక్షణ కూడా పొందినట్లు తెలిపింది. చాలా కాలంగా మెగాఫోన్ పట్టాలని అనుకుంటున్నట్లు, అన్ని కుదిరితే త్వరలోనే ఓ సినిమాను తెరకెక్కిస్తానని చెప్పింది. అయితే అంతకంటే ముందు స్క్రీన్‌ప్లేపై పట్టు సాధించాలని, దాని కోసం కొందరు దర్శకుల వద్ద పనిచేయాలని ఉందని తెలిపింది. ఇక అదే టైమ్‌లో కథలను కూడా సిద్ధం చేసుకుంటానని చెప్పుకొచ్చింది. ఇప్పటికే కంగాన రనౌత్, రేవతి, నందితా దాస్, హేమామాలిని, పూజా భట్ వంటి నటీమణులు దర్శకురాళ్లుగా మారి సక్సెస్ అయ్యారు. కాగా రాధికా నటనకు మాత్రం స్వస్థి చెప్పనని, తొలి ప్రాధాన్యత నటనకేనని వెల్లడించింది. ప్రస్తుతం రాధికా ఆప్టే నటిగా వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. తెలుగులో ఈ అమ్మడు బాలకృష్ణ సరసన 'లేజెండ్', 'లయన్' సినిమాలు చేసింది. ఇక రజినీతో 'కబాలి' సినిమా చేసింది. ఇద్దరూ స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ అమ్మడుకు సౌత్‌లో అవకాశాలు కరవైయ్యాయి.



# 'రైటర్ పద్మభూషణ్' గా సుహాస్

'కలర్‌ఫొటో' చిత్రంతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్నాడు సుహాస్. 'హిట్ 2' లాంటి చిత్రాల్లో నెగిటివ్ రోల్స్‌తోనూ ఆకట్టుకున్నాడు. హీరోగా మరో మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు రెడీ అవుతున్నాడు. 'రైటర్ పద్మభూషణ్' టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడు. ఈ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో స్ట్రగులింగ్ రైటర్‌గా కనిపించనున్నాడు సుహాస్. ఫిబ్రవరి 3న చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు అనౌన్స్ చేస్తూ..కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. జీవితంలో ఏదో సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువకుడిగా కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నాడు సుహాస్. పోస్టర్‌ను బట్టి విజయవాడ బ్యాక్‌డ్రాప్‌లో కథ ఉంటుందని అర్థమవుతుంది. టీనా శిల్పరాజ్ హీరోయిన్. ఆశిష్ విద్యార్థి, రోహిణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# 7/ఎ బృందావన కాలనీకి సీక్వెల్

2004లో విడుదలైన 7/ఎ బృందావన కాలనీ సినిమా తెలుగు, తమిళ భాషల్లో సూపర్ హిట్ అయింది. లవ్ స్టోరీ, కామెడీ జానర్ లో వచ్చిన ఈ చిత్రం, కథ, పాటలతో ప్రేక్షకులను కట్టి పడేసింది. సెల్వ రాఘవన్ డైరెక్షన్‌లో రవి కృష్ణ, సోనియా అగర్వాల్ జంటగా నటించారు. ఈ సినిమా విడుదలైన నాటికి ఈ పేర్లు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేకపోయినా, వీళ్ల నటనతో అందరినీ మెప్పించి సినిమా థియేటర్లకు రప్పించారు. అయితే, ఈ సినిమా మళ్లీ సెట్స్ పైకి వెళ్లనుంది. తాజాగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో చిత్ర నిర్మాత ఏఎం రత్నం 7/ఎ బృందావన కాలనీకి సీక్వెల్ గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు.సినిమా పార్ట్ 2ను నిర్మించే ఆలోచనలో ఉన్నామని ఏఎం రత్నం వెల్లడించారు. అయితే, ఈ సినిమాకి రవికృష్ణనే మళ్లీ కథానాయకుడిగా నటిస్తారని ఏఎం రత్నం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి సెల్వరాఘవన్‌తో కూడా చర్చలు జరుపినట్లు తెలిపారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ హరి హర వీర మల్లు షూటింగ్ లో ఉన్న సెల్వరాఘవన్ పనులు పూర్తయ్యాక ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తామని నిర్మాత తెలిపారు.

## ఉదయాన్నే కుంకుమపువ్వు
# నీటిని తాగితే ప్రయోజనాలెన్నో!

ప్రతిరోజూ ఉదయం టీ, కాఫీలు తాగడం చాలామందికి అలవాటు. అయితే రోజూ టీ, కాఫీలు తాగకుండా కుంకుమపువ్వు కలిపిన నీటిని తీసుకుంటే ఆరోగ్యానికి చాలామంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఈ కుంకుమపువ్వు నీటిని టేస్టీగా ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందామా..

**తయారీ విధానం :** మూడు బాదంపప్పులు, యాలకులు– నాలుగు, కుంకుమపువ్వు – కొద్దిగా. ముందుగా రోట్లో బాదంపప్పులు వేసుకుని నూరుకోవాలి. ఆ తర్వాత యాలకులు, కొద్దిగా కుంకుమపువ్వు కూడా వేసుకుని నూరుకోవాలి. స్టవ్‌పై గిన్నె పెట్టుకుని లీటర్ లేదా, రెండు లీటర్లు నీటిని పోసి అందులో బాదం, కుంకుపువ్వుల మిశ్రమాన్ని వేసి ఐదునిమిషాలపాటు మరగనివ్వాలి. ఆ తర్వాత ఆ నీటిని వడకట్టుకుని అందులో తేనె కలుపుకుని తాగాలి.

**ప్రయోజనాలు**

ప్రతిరోజూ ఉదయం ఖాళీపొట్టతో ఈ నీటిని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఈ నీటిని మహిళలు తీసుకుంటే.. రుతుక్రమ సమయంలో వచ్చే కడుపునొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

– వాతావరణ పరిస్థితుల వల్ల జుట్టు రాలిపోవడం సహజం. కుంకుమపువ్వు, బాదంపప్పు కలిపిన నీటిని కనీసం వారం, పదిరోజులు తీసుకుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. అలాగే ఈ నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరుస్తుంది.

– కుంకుమపువ్వును పాలల్లో లేదా, నెయ్యిలో కలిపి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుందని డాక్టర్ షుచిన్ బజాజ్ తెలిపారు. కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల.. మెదడు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైందని ఆమె అన్నారు.

– కుంకుమపువ్వు నీటిని రాత్రి నిద్రపోయే ముందు తాగితే.. ప్రశాంతంగా నిద్రపడుతుందని, ఆరోగ్యానికి చాలా మంచిదని బజాజ్ అన్నారు.



## వసూళ్లలో
# దూసుకుపోతున్న ధమాకా

రవితేజ ద్విపాత్రాభినయం చేసిన ధమాకా సినిమాకు త్రినాథ్‌రావు నక్కిన దర్శకత్వం వహించాడు. క్రాక్ తర్వాత రవితేజ నుండి ఆ రేంజ్ పర్ఫార్మెన్స్ చూడటంతో అభిమానుల సంతోషాలకు హద్దులు లేకుండా పోయాయి. ఇక శ్రీలీల తన నటన, డ్యాన్స్‌తో అందరిని ఆకట్టుకుంది. భీమ్స్ సిసిరోలియో తన బాణీలతో ప్రేక్షకులను సీట్లలో కూర్చోనివ్వలేదు. ఇప్పుడు రవితేజకు 'ధమాకా' బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. వరుస ఫెయిల్యూర్స్‌తో పట్టుకోల్పోయిన రవితేజ మార్కెట్ ఈ సినిమాతో మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ గత శుక్రవారం రిలీజైన ఈ సినిమా మొదటి షో నుండి మిక్స్డ్ రివ్యూలను తెచ్చుకుంది. కానీ వసూళ్లలో మాత్రం జోరు చూపిస్తుంది. టాక్‌తో సంబంధంలేకుండా భారీ కలెక్షన్‌లు సాధిస్తూ బాక్సాఫీస్ దగ్గర రవితేజ సత్తా ఎంటో తెలియజేస్తుంది. రోజురోజుకు ఈ సినిమాపై ఆదరణ పెరుగుతూనే ఉంది.ధమాకా మూవీ నాలుగు రోజుల్లో నలభైకోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసినట్లు లెక్కలుచెబుతున్నాయి. ఇంత త్వరగా 40కోట్ల గ్రాస్ కలెక్షన్లు క్రాక్ సినిమాకు కూడా రాలేవు. ఇలాగే దూసుకుపోతే త్వరలోనే వంద కోట్ల గ్రాస్ టచ్ చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు. పైగా ఈ సినిమాకు పోటీగా రిలీజైన 18పేజీస్ అంతంత మాత్రంగానే రాణిస్తుంది. అంతేకాక వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ సినిమాలేవి రిలీజ్ కావడం లేదు. దాంతో ధమాకా సినిమాకు మరో రెండు వారాల వరకు అసలు పోటీనే లేదు. ఈ లోపు నిర్మాతలు లాభాల బాట పట్టడం ఖాయం అంటున్నారు.

## మధుమేహస్తులు కంటి చూపును పరిశీలించుకుంటున్నారా?

మధుమేహస్తులు కంటి చూపును పరిశీలించుకుంటున్నారా? మీరు కొద్దిపాటి నిర్లక్ష్యం వహించినా.. కంటి చూపును కోల్పోయే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు కళ్లలోని అత్యంత సున్నితమైన రక్త నాళాలకు నష్టం చేకూరుతుంది. బ్లడ్‌లో షుగర్ లెవల్ పెరిగితే.. రెటీనాకు హాని చేస్తుంది. రెటీనా దెబ్బతినడం వల్ల.. కంటిచూపు సరిగ్గా కనపడదు. లేదా శాశ్వతంగా చూపును కోల్పోయే ప్రమాదముందని వైద్యులు చెబుతున్నారు.

– దయాబెటిక్ ఉన్నవారిలో రెటినోపతి, గ్లాకోమా, కంటిశుక్లం వంటివి సాధారణంగా ఉంటాయి. కంటిచూపును కాపాడుకోవాలంటే.. తప్పనిసరిగా షుగర్ లెవల్స్‌ను పరిశీలించుకుంటూ ఉండాలి. చక్కెర స్థాయిల్ని నియంత్రణలో ఉంచుకుంటే కంటిచూపును కాపాడుకోవచ్చు.

– పొగ త్రాగే అలవాటున్న వారిలో కంటి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినే అవకాశముంది. వైద్యుల సలహా మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ధూమపానం చేయకూడదు.

– పోషకాహారం తీసుకుంటే కంటిచూపును కాపాడుకోవచ్చు. విటమిన్ ఎ, సి, ఇ ఉన్న ఆహారం తీసుకోవాలి. ఆకుకూరలు, చేపలు, వాల్‌నట్స్, బాదం, బీన్స్ వంటివి ఆహారంలో భాగంగా తీసుకుంటే చక్కెర స్థాయిల్ని నియంత్రించవచ్చు.

– సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా నేత్ర వైద్యుని వద్ద కంటిని పరీక్షించుకోవడం తప్పనిసరి

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com